నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శనివారం ఆగస్టు 03, 2024
www.navatelangana.com



ఏసీబీ వలలో పర్వతగిరి ఎస్సై..

బెయిల్ కోసం రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ఎస్సై గుగులోతు వెంకన్న, ఏఆర్‌పీసీ(డ్రైవర్) పసునూరి సదానందంలు పట్టు బడ్డారు. బాధితుడి బాధావత్ భాస్కర్ అనే వ్యక్తి వద్ద నుండి రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27వ తేదీన పర్వతగిరి ఎస్సై జి.వెంకన్న ఆధ్వర్యంలో అన్నారం షరీఫ్‌లో గుడుంబా బెల్లం తరలిస్తున్న ట్రాలీ ఆటోను పట్టుకుని బాధావత్ భాస్కర్, బాదావత్ రాజేష్, భూక్యా రవిల పై కేసు నమోదు చేశారు. వీరి ముగ్గురికి జుడీషియల్ కస్టడీ, 41 నోటీస్ ఆక్ట్ కింద నోటీసులు ఇవ్వాల్సి ఉండగా వారికి ఇవ్వకుండా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పించుకున్నాడు. కాగా అసలు విషయం ఏమిటని భాస్కర్ మిత్రుడు అజ్మీరా వెంకట్ ద్వారా ఎస్సైని అడిగించగా రూ.70వేలు ఇస్తే స్టేషన్ బెయిల్ ఇస్తా లేకపోతే జైలుకు పంపిస్తా అని ఎస్సై చెప్పాడని, అదే రోజు పెట్రోలు పంపు మేనేజర్ రాంబాబు అనే వ్యక్తికి రూ.20వేలు ఫోన్ పే చేస్తారని చెప్పారు. మిగిలిన రూ.50 వేలు ఇస్తేనే 41 నోటీస్ ఇస్తానని లేకపోతే జైలుకు పంపిస్తా అని ఎస్సై అన్నట్లు తెలిపారు. ఎస్సైకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేకపోవడంతో బాధితులు తమను ఆశ్రయించినట్లు చెప్పారు. దీంతో శుక్రవారం రూ.40వేలు డ్రైవర్ సదానందం ద్వారా ఎస్సై వెంకన్నకు డబ్బులు లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పారు. దీంతో ఇద్దరిని కస్టడిలోకి తీసుకున్నట్లు శనివారం ఉదయం వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని వివరించారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు ఎల్.రాజు, శ్యాంసుందర్, ఎస్.రాజు, సిబ్బంది గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేండ్ల శ్రమ ఫలితంగానే వైద్య కళాశాలకు ఎన్ఎంసీ అనుమతి

మాజీ ఎమ్మెల్యే పెద్ది, బీఆర్ఎస్ శ్రేణులు హర్షం..

నష్టపోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలివ్వాలి

నవతెలంగాణ-నర్సంపేట



నాలుగేండ్లుగా శ్రమించడం వల్లనే నర్స ంపేట వైద్య కళాశాలకు ఎన్ఎంసీ అనుమతి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ ఎస్ శ్రేణులతో కలిసి వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా టపాకాయయలు కాల్చి, స్వీట్లను పంచి బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలను చేసుకొన్నారు. అనంతరం పెద్ది నర్సంపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాడు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో మంజూరైన వైద్య కళాశాల ఏర్పాటు ప్రక్రియ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వ అవసరాలకు సేకరించిన ప్రభుత్వ భూమిలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడానికి సంకల్పించామని, నాడు జిల్లా ఆసుపత్రి ఏర్పాటు చేసినందునే ఆ తర్వాత వైద్య కళాశాల మంజూరుకు అవకాశం వచ్చిందన్నారు. వెనువెంటనే ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు తీసుకొచ్చి యుద్ధ ప్రాతిపదకన కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు. తది దశలో తగిన బోధన వైద్యులు, సిబ్బంది పోస్టులు కేటాయించారని తెలిపారు. అన్ని రకాల మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్లనే బోధన వైద్యులు, ఇతర సిబ్బంది సుముఖత వ్యక్తం చేస్తూ చేరారని చెప్పారు. వైద్యులు, సిబ్బంది, ఈ యేడాది చేరనున్న విద్యార్థులకు స్వాగతం తెలుపుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం వేగవంతంగా మిగతా పనులను చేపట్టి విద్యార్థులకు, వైద్యులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. 100 ఎంబీబీఎస్ సీట్ల అనుమతిని ఈ ప్రభుత్వం 50 సీట్లకే కుదించడం దురదృష్టకరమన్నారు. మిగతా సీట్లను కూడా కేటాయించి భవిష్యత్‌లో పీజీ సీట్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాడు 20 ఎకరాలు ఇచ్చిన రైతు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉద్యోగ అవశాలు కల్పిస్తామని చెప్పి నచ్చజెప్పి సేకరించామని గుర్తు చేశారు. అదే తీరులో రైతు కుటుంబాల్లో ఒకరికి వైద్య కళాశాలలో ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్, వైద్య విద్య ఉన్నతాధికారులను త్వరలోనే కలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మునిగాల వెంకటరెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, వాసం కరుణ, గోనె యువరాజు, పెండ్యాల యాదగిరి, బీరం నాగిరెడ్డి, పెరుమండ్ల ప్రభాకర్, పెండెం వెంకటేశ్వర్లు, కొప్పు భాస్కర్, రాయరాకుల సారంగం తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలి

రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఖానాపురం

ఉపాధి హామీ పనులలో భాగంగా పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని రైతు కూలీ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి వినతి పత్రాన్ని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, తహసిల్దార్‌లకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి రోజులు గడుస్తున్నా కూలీలకు డబ్బులు ఇంకా అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. అ గ్రామాలలో సీజనల్ వ్యాధుల ప్రభలకుండా అధికారులు తగు చర్యలు చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర ఆనంద్, జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, జిల్లా నాయకులు శివరాత్రి కుమారస్వామి, నారాయణ, జాడి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ రైతుల ఆరెస్ట్..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ, ఏనుగల్లు గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులు తమకు అన్యాయం జరుగుతుందంటూ ఆందోళనలు చేస్తున్నారు. ఈక్రమంలో వారిని శుక్రవారం పర్వతగిరి పోలీసులు అరెస్టు చేశారు. రోడ్డు నిర్మాణంతో తమ జీవనాధారం అయినటువంటి వ్యవసాయ భూములు కోల్పోతున్నందున శుక్రవారం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. దీంతో ముందస్తుగా రెండు గ్రామాల రైతులు బోయినపెల్లి యుగేంధర్‌రావు, దమిశెట్టి నర్సింగం, కానుగంటి కుమారస్వామి, భిక్షపతి, తోట కుమారస్వామి, బుక్క దేవేందర్, మదార్, ఆజీత్ తదితరులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరిలించారు.

మాధన్నపేట పెద్ద చెరువు తూము విడుదల

నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట పెద్ద చెరువు తూము నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. శుక్రవారం ఏఈ నిథిన్, పలువురు ఆయకట్టు రైతు ప్రతినిధులు కలిసి తూము విడుదల చేశారు. ఈ వానాకాలంలో వరి పంటకు సాగు నీరందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో మధ్యహ్నం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు పాల్గొనుటకు గాను జిల్లాలోని ఉపాధ్యాయులను తరలిస్తున్న టిజి ఆర్టీసీ బస్సులను కలెక్టరేట్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని 13 మండలాలలో విద్య, మైనారిటీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలలో పదోన్నతి పొందిన సుమారు 634 మంది ఉపాధ్యాయులు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే సభకు హాజరై తిరిగి సురక్షితంగా చేరుకునేలా చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు .ప్రతి టీజీ ఆర్టీసీ బస్సులో డ్రైవర్, అటెండెంట్, ఏఎన్ఎం, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

సంస్థ పరిరక్షణకు తెలంగాణ సమాజం ఏకం కావాలి..



బొగ్గు గనులన్నింటినీ సింగరేణికే కేటాయించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య

రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, ఆశయ్య, వెంకటేశ్

భూపాలపల్లిలో సింగరేణి పరిరక్షణ యాత్ర

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సింగరేణి సంస్థను పరిరక్షించుకోవడానికి రాజకీయాలు, సంఘాలకతీతంగా తెలంగాణ సమాజం ఏకం కావాలని సింగరేణి పరిరక్షణ యాత్ర రథసారధి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. జులై 27వతేదీన ప్రారంభమైన సింగరేణి పరిరక్షణ యాత్ర శుక్రవారం భూపాలపల్లి జిల్లాకేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిని పరిరక్షించుకునేందుకు నిర్వహిస్తున్న ఈ యాత్రలో కార్మికుల ఇండ్లలోనే బస చేస్తున్నామని, వారి ఇండ్లల్లోనే అల్పహారం, భోజనం చేస్తూ సింగరేణి ప్రయివేటీకరణ వల్ల జరిగే పరిణామాలను వివరిస్తూ, కార్మికులను, వారి కుటుంబసభ్యులను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో ఇప్పటికే బొగ్గు గనులు మూతపడుతున్నాయని, మరో మూడేండ్లలో మరికొన్ని మూతపడుతున్నాయని అన్నారు. బీజేపీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రధాని మోడీ బొగ్గుగనుల ప్రయివేటీకరణను ముమ్మరం చేశారని తెలిపారు. ఇందులో భాగంగానే సింగరేణి గుర్తించిన 15 బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకుండా వేలం వేసి ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తుందని విమర్శించారు. కోయగూడెం 3వ బ్లాకు, సత్తుపల్లి 3వ బ్లాకు బొగ్గుగనులను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడానికి వేలం వేస్తున్నారన్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సైతం వేలం వేయడానికి రూపొందించిన జాబితాలో చేర్చారని తెలిపారు. 1990కి ముందు గనులు ప్రభుత్వరంగంలో ఉండేలా చట్టాలుండేవని, గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమంతోపాటు పర్యావరణ పరిరక్షణ, నీటి ప్రవాహ పరిరక్షణకు చట్టాలు చేశారన్నారు. 1990 తర్వాత పీవీ ప్రధాని ఆయ్యాక అమలుచేసిన నూతన ఆర్థిక, సరళీకరణ విధానాలతో కొత్త చట్టాలు చేయడం ప్రారంభించారని తెలిపారు. తాజాగా గనులను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ల్యాండ్ యూటిలైజేషన్ పాలసీని సవరించి ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. దాంతో బొగ్గు, ఇతర మినరల్స్‌ను వెలికితీసే అవకాశం ప్రయివేటు వ్యక్తులు, సంస్థలకు అప్పగించే వెసులుబాటు కలిగిందన్నారు. కోయగూడెంలో 1/70 యాక్టు అమలులో ఉన్నందున.. అక్కడ బొగ్గు తవ్వాలంటే గిరిజనులు లేదా గిరిజన సంస్థలు మాత్రమే చేయాలని తెలిపారు. సత్తుపల్లిలో 3వ బ్లాకులో బొగ్గును ప్రయివేటు వ్యక్తులు తవ్వాలంటే సింగరేణి సంస్థ భూమిలోనే డంప్ చేయాల్సిన పరిస్థితి ఉందని, దాంతో ఈ రెండు బ్లాక్‌లను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించినా ఇప్పటి వరకు వారు మైనింగ్ చేయలేకపోయారన్నారు. బొగ్గు గనుల మంత్రి అయిన తెలంగాణ ఎంపీ కిషన్‌రెడ్డినే సింగరేణికి ఉరితాడును బిగించేలా తాజాగా హైదరాబాద్‌లోనే బొగ్గుగనుల వేలం పాటను ప్రారంభించారన్నారు. వీరికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంతపాడేలా ఈ వేలం పాట కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొనడం విచారకరమని తెలిపారు. సింగరేణికి బొగ్గుగనులను కేటాయించాలని వినతిపత్రం ఇచ్చి కాంగ్రెస్ చేతులు దులుపుకుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు అన్ని సంఘాలు కలిసి సకల జనుల సమ్మె ఎలా చేశారో.. అదేస్థాయిలో మరోమారు తెలంగాణ సమాజం ఐక్యంగా సింగరేణిని కాపాడుకోవడానికి ఉద్యమించాలని కోరారు. అనంతరం భూపాలపల్లిలోని కేటీకే ఓసీ-2 వద్ద సభ నిర్వహించారు.

బొగ్గు గనులన్నింటినీ సింగరేణికే కేటాయించాలి : రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వెంకటేశ్

రాష్ట్రంలోని బొగ్గుగనులన్నింటనీ సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి పరిరక్షణ యాత్ర సభ్యులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వెంకటేశ్ డిమాండ్ చేశారు. భూపాలపల్లిలోని కేటీకే ఓసీ-2 వద్ద సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించిన సమావేశంలో భూపాల్ మాట్లాడారు. ఒకప్పుడు 1.20 లక్షల మంది కార్మికులతో కళకళలాడిన సింగరేణి సంస్థ.. ఇప్పుడు 40 వేల మందికే పరిమితమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ప్రయివేటీకరించడం వల్ల భవిష్యత్తులో సింగరేణిలో గనులు మూతపడి కార్మికుల బతుకులు రోడ్డునపడే ప్రమాదముందని విచారణ వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నాయకత్వంలోనే హైదరాబాద్‌లో తాజాగా 61 బొగ్గు బ్లాకులకు వేలం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కోల్ ఇండియాకు చెందిన 200 బొగ్గు గనులను ప్రయివేటుపరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు గనులను వేలం వేయడం ద్వారా రూ.35,000 కోట్ల ఆదాయం వస్తుందని పార్లమెంటులో చట్టం తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం రంగ సంస్థే కాకుండా స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన సింగరేణికి.. రాష్ట్ర ప్రభుత్వం నేటికీ రూ.30 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇంత జరుగుతున్నా సింగరేణిని పరిరక్షించుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించకపోవడం విచారకరమన్నారు. సింగరేణి సంస్థ లాభాల్లో ఉంది కాబట్టి దీన్ని బలహీనపరిచి అంబానీ, అదానీ లాంటి వాళ్లకు గనులను అప్పగించడానికి కేంద్రం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కారణమైన సింగరేణిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. సంస్థను కాపాడుకోవడానికి రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి. ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు, సీపీఐ(ఎం) భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కంపటి రాజయ్య, వెలిశెట్టి రాజయ్య, భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి కంపెటి రాజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీవాకడే

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి ఈనెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు రోజులపాటు జరుగనున్న ఈకార్యక్రమంలో రోజువారీగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ పటిష్ఠంగా జరుగుటకు మండల స్థాయిలో జిల్లా పరిషత్ సీఈఓ, డిఆర్డీఓ, పట్టణాల్లో మునిసిపల్ కమి షనర్లు పర్య వేక్షించాలన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, స్వయం సహాయక సంఘాలు, యూత్, వార్డు కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వ హించి అందరిని భాగస్వాము లను చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్లలో పారిశుధ్య పనులతోపాటు, ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మురుగు కాలువ లను శుభ్రం చేయించాలన్నారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. తాగు నీటి, వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంకు శుభ్రత, మంచినీటి సరఫరా, నిర్ణీత మోతాదులో క్లోరికేషన్ చేసేలా చూడాలని, 300 చదనపు గజాల ప్లాట్ ఉన్న భవనాలు వర్షపు నీటి నిలువ ఏర్పాట్లను చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, గ్రామాలలో ఫివర్ సర్వే నిర్వహణ, దోమల నివారణకు అయిల్ బాల్స్ ను తయారు చేయించి చేసి మురుకి నీటి నిలువలలో ఒదిలే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం‌పై విద్యార్థులకు వ్యాసరచన, పద్య గేయాల పోటీలు నిర్వహించి బహుమతులను అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ డీఈవోకు సూచించారు. వన మహోత్సవం కింద గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు, పట్టణాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలన్నారు. కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్క పేరు పై కార్డ్ ఏర్పాటు చేసి పేరు వచ్చేలా మొబైల్ సెల్ఫీ తీసి వెబ్ సైట్ ఎవతీఱ శ్రీఱటవ.అఱఎ.ఱఅ లో అప్‌లోడ్ చేసిన అత్యుత్తమ ఫొటోకు బహుమతులు అందిస్తామన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు చేస్తూ జిల్లా లక్ష్యాన్ని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో డీఆర్డీవో కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమ నిర్వహణపై బల్దియా కమిషనర్ సమావేశం

వరంగల్:

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానా జీ వాకడే అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరం లో బల్దియా ఉన్నతాధికారులు సిబ్బంది తో స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశా రు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం - పచ్చదనం పేరుతో ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ డానికి ప్రణాళికను ప్రకటించడం జరిగిందని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, స్థానిక డివిజన్ కార్పొరేటర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు ఆర్‌పీలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని రోజువారి కార్య క్రమం నిర్వహణను సంబంధిత ప్రత్యేక అధికా రులు డాక్యుమెంట్ రూపంలో పొందుపరిచి అవసరం మేరకు ఫోటోలు తీసుకొని సిద్ధంగా ఉండా లని, కార్యక్రమం విజయవంతం కోసం మెప్మా కు చెందిన ఆర్పీలు స్వయం సహాయక మహిళ సభ్యులతో విస్తృత ప్రచారం కల్పించాలని బల్ది యా పరిధి లో ఉన్న హన్మకొండ వరంగల్ జిల్లా లో ప్రతి రోజూ ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని అక్కడ పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమం విజయవంతం చేయాల్సి ఉన్నందున 5 రోజులపాటు అధికారులు, సిబ్బంది కి ఎలాంటి సెలవులకు అనుమతి లేదని కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ శైలజ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు సరికాదు

మండల సర్పంచ్‌ల ఫోరం

తాజా మాజీ అధ్యక్షులు భూక్య పవన్ కుమార్

నవతెలంగాణ- ములుగు

తాజా మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు సరికాదని ములుగు మండల తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పవన్ కుమార్ నాయక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసి ఒక్కొక్క సర్పంచ్ లక్షల్లో అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నామని, మాయొక్క వేదనను గాంధేయ మార్గంలో ప్రభుత్వానికి తెలియపరుస్తామని శుక్రవారం హైదరాబాద్ సెక్రెటరేట్ ను ముట్టడించి మా బాధలను ప్రభుత్వానికి విన్నవించుకునే కార్యక్రమంలో భాగంగా ఈరోజు వెళ్లేది ఉండేదని తెలిపారు. ఈకార్యక్రమానికి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నమని, సర్పంచ్‌లు చేసిన పనులకు న్యాయంగా రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండలములోని మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-వెంకటాపురం

స్థానిక పోలీస్టేషన్ ఆవరణలో ఆదివారం నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు శుక్రవారం ఎస్సై కె.తిరుపతిరావు ప్రకటనలో తెలిపారు.. ఈపోటిల్లో గ్రామం నుంచి ఒక జట్టు పాల్గొనాలని తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన మూడు జట్లకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE WARANGAL
O.S.NO. 2858 OF 2022

Between:
Koosam Saranga Pani ...Plaintiff
And
Rekulapalli Sadanandam and others ...Defendants

NOTICE

D-10 Sri Rekulapally Sadanandam. S/o. Late Ramaswamy, aged 37 Years, Occ: Business, H.No. 15-4-199/1, Swami Vivekananda Veedhi. Warangal

Whereas the above named plaintiff has instituted a suit against you for permanent Injunction. You are hereby summoned to appear in this court in Person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit. or who shall be accompanied by some person. able to answer all such questions, on the 20th August 2024 at 10.30 a.m. to answer the claim: and the day fixed for your appearance is appointed for the final disposal of the suit, you must be prepared to produce on that day all the witnesses upon who's evidence and all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

(By the Order of the Court)
KONDABATHULA RAMESH BABU M.A., LL.M.
Advocate,H.No.1-/-838/1,Adalath. Hanamakonda. Cell:9440 301 301

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO. 3230 OF 2022

Between:-
Ankam Gyaneshwar ...Plaintiff
AND
Smt. Bogem Rekha ... Defendant

NOTICE

To.
2). Smt. Bogem Rekha W/o. Ravinder, Occu: Government Employee R/o. H.No.2-4-1379 Ashok Colony, Hanumakonda city District.

Please take notice that the above named plaintiff filed the suitagainst you for recover of money. In the above suit the plaintiff sent the summons to your addressee on several times, but the same were returned as un-served. Therefore the Hon'ble court was pleased to order to issue summons through substitute service to you the defendant informing you that the suit filed by the plaintiff is posted to 12-08-2024 for appearance. Therefore you are hereby required to appear before the above said court on 12-08-2024 at 10:30 A.M., either in person or through your advocate to answer the questions, which may likely to put by the Hon'ble court, failing which the matter will be decided in your absence according to law.

// By order of the Court //
CH. CHIDAMBER NATH
DASARI VENKATESH
H.No.11-23-2175, Ganesh Nagar, Desasipet Raod
Advocates - Warangal
Cell No 9948433985

IN THE COURT OF THE I ADDL. DISTRICTAND SESSION JUDGE AT WARANGAL
APPEAL. NO. 48 OF 2023

Between:
Bank of India, Warangal Branch, **... Appellant / Plaintiff**
Versus
M/s. Swapna Kiranam & General Stores Represented by its Prop: Smt. Chikoti Swapna and others **... Respondents / Defendants**

To
1. M/s. Swapna Kiranam & General Stores Represented by its Prop: Smt. R/o: Chikoti Swapna, H.No. 9-8-40, Yellam Bazar, Warangal.
2. Smt. Chikoti Swapna, W/o: Suresh, Age: 38 Years, Occu: Business, R/o: H.No.9-8-40, Yellam Bazar, Warangal.
3. Sri. Enagandula Veeraswamy, S/o: Komuraiah, Age: 51 Years, Occu: Mastry, R/o: H.No. 7-85, Gandhi Nagar, Pasra Village, Govindaraopet Mandal, Warangal District Presently Mulugu District

NOTICE

Please take notice that the above suit is posted to 21-08-2024 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court ty 10-30 am on 21-08-2024 in person or through an advocate to answer the claim. Failing which the matter will heard and decided in your absence.

(BY THE ORDERS OF THE HON'BLE COURT)
BH. NANDA KISHOR
Advocate
H.No. 16-4-1203/4F/502, Shivanagar,
Date:01-08-2024 Warangal-506002
Place: Warangal Cell:9848846176

Proclamation of Sale Under Order 21 rule 64, 66 of CPC
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి న్యాయస్థానము,వరంగల్
E.P.NO. 77 OF 2022

Between :
Allanki Raghunath,S/o.Late Venkataiah, Age : 53, R/o. Konduruvari Street, JPN Road, Warangal ...Decree Holder
And
Hari Financer's Rep. by its proprietor T. Hari Gopal, S/o. Venkataiah, Age : 62 years, Occ : Business, R/o. H.No. 8-11-153, Kondurivari Street, Warangal. ...Judgment Debtor

సమస్త ప్రజానికానికి తెలియ జేయునది ఏమనగా Allanki Raghunath, S/o. late Venkataiah, R/o. Kondurivari Street, Warangal, తనకు రావల్సిన డబ్బులు రాబట్టుకొనుటకై O.S.NO. /20, ద్వారా డిక్రీ పొంది ఉన్నారు. సదరు డిక్రీని అనుసరించి చెల్లించవలసిన అసలు, మిత్తి మరియు ఖర్చులు చెల్లించని కారణంగా EP NO. 77 OF 2022 ద్వారా మొత్తం డబ్బులు రాబట్టుకొనుటకై శ్రీ Thota Harigopal, S/o. Venkataiah గారి స్వాధీనానుభవ యాజమాన్య హక్కు భుక్తంలోని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని బహిరంగ వేలం వేయుడం కోసం 28-08-2024 రోజున ఉదయం 10-30 నిమిషాలకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తి కల వారు 28-08-2024 రోజున ఉదయం 10-30 నిమిషాలకు పైన తెలిపిన కోర్టులో బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ప్రచురణ వేలంలో పాల్గొని దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేయవచ్చును. ఈ రోజు వరకు బాపతు అసలు, వడ్డీ మరియు ఖర్చులు కలిపి గారికి రావల్సిన డబ్బులు బకాయి రూ.2,69,071.

Schedule of the Property

A house property consisting of ground, two floors RCC Building bearing No. 8-11-153 to an extent of 200 Square Yards (Approximately) situated at Kondurivari Street, JPN Road, Warangal District as bounded as Under :
East : House of B.Hari Shanker, **West**: House of Dasari Nageshwar, **North** : House of Ramaseetha, W/o. T. Harigopal, **South** : Muncipal Road

CH. SWAMYNATHAN, Advocate
#12-170, JPN Road, Warangal

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- IX-ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT. AT:L.B.NAGAR.
MVOP.No.514 OF 2023

BETWEEN:
1.Thodeti Raju, S/o.Thodeti Kumar, Aged about 20yrs, Occ: Private Job, R/o.H.No.3-44, Mirzampet, Karimnagar District, Telangana State, Presently Residing at H.No.5-6/A/34, Malli karjuna nagar Colony, L.B Nagar, Rangareddy District, Telangana State. ...PETITIONER
AND
1.Koturu Ravi, S/o.Kothuru Kanakaiah, Aged about 40yrs, Occ: Driver of the crime vehicle, R/o.H.No.149/2, Boina Bazar, Inagurthi Village, K Samudram, Warangal District, T.G, Pin Code 506 112, Cell: 9704373497,
2.Yakabram Medi, S/o.Medi. Uppalaiah, Aged about 50yrs, Occ:Owner of the crime vehicle, R/o.H.No.45-6-689, Gorrekunta, Geesugonda, Warangal District, Telangana State-506 330, ...RESPONDENTS

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respon dent No.1) for compensation for Rs.25,00,000/- and the same is posted for your appearance on 27-08-2024. You are advised to appear **on 27-08-2024 at 10.30 A.M.** before the said court either in person or through an Advocate failing which, the case will be decided Ex-party.

(BY THE ORDER OF THE COURT)
J.THIRUPATHI REDDY
Advocate
H.NO.1-9-260, Opp. Govt.Primary School Kushaiguda Bus stop, Hyderabad-62. 9866 53 8586

దళితకాలనీ వైపు కన్నెత్తి చూడని పాలకులు

- కాలనీలో పేరుకుపోతున్న సమస్యలు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని దళిత కాలనీలో సైడ్ డ్రైనేజీ, సిసి రోడ్డు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దళిత సంఘంనాయకులు మారపల్లి సు ధాకర్ అన్నారు. శుక్రవారం దళిత కాలనీ స్థానికులతో కలిసి ఆయన సందర్శించి పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా దళితకాలనీలు అభివృద్ధి జరిగేలా నిధులు విడుదల చేసి, తక్షణ మే సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎప్పటిక ప్పు డు దోమలను నివారించేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీ సుకోవాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక శ్రద్ధ వహించి దళితకాలనీలకు సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి కమల, ధైనంపల్లి పద్మ పుష్ప, సుజన, రమ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- హనుమకొండ సీఐ సతీష్ కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మత్తు పదార్థాలకు యువత బానిసకాకుండా దూరంగా ఉండాలని హన్మకొండ సిఐ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సుధానగర్‌లోని ఎస్ఎంఎస్ హాస్టల్లో 'డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, మార్పు యువతతోనే వస్తుందని, కానీ అలాంటి యువత గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, వారిపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, వారు కోరుకున్న ఆశలు నెరవేర్చుకోవడం కోసం సిద్ధంగా ఉండాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు మంచి ఉద్యోగం సంపాదించుకోవాలని లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రఘునాథరెడ్డి, హాస్టల్ వార్డెన్స్ శ్రీదేవి, మోతిలాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి దశలోనే వ్యాధిని గుర్తిస్తే నివారణ సాధ్యం

నవతెలంగాణ-ఆత్మకూరు



మొదటి దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని ప్రజలు గమనించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే.స్పందన అన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులో డాక్టర్ కే.స్పందన మాట్లాడుతూ మొదటి దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి సరైన వైద్య చికిత్స అందిస్తే ప్రాణాపాయం ఉండదని తెలిపారు. శుక్రవారం పిహెచ్‌సీలో 101 మంది మహిళలకు ఐదుగురు డాక్టర్‌లు మూడురకాల క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేశారు. అందులో ముగ్గురికి ఓరల్ క్యాన్సర్, మరో ముగ్గురికి రొమ్ము క్యాన్సర్, మరో ఏడుగురికి గర్భసంచి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి జీఎంహెచ్ లేదా ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు తెలిపారు. మొదటి దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని మండల వైద్యాధికారి డాక్టర్ కే స్పందన తెలిపారు. కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, సూపర్వైజర్ లు ఏఎస్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతపై దృష్టి సారించాలి

- మండల ప్రత్యేక అధికారి మేన శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పచ్చదనంతోపాటు పరిశుభ్రతపై పంచాయతీ స్పెషలాఫీసర్లు దృష్టి సారించాలని మండల స్పెషలాఫీసర్ మేన శ్రీనివాస్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతపై తహశీల్దారు, గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, వీఓ అధ్యక్షులు, సీసీలు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, మండల విద్యాశాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలతో పాటు ఆయా శాఖల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ప్రాంతాలలో పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే కాకుండా వాటి ఆవశ్యకతను వివరించి మొక్కలు విరివిగా పెంచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకునేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు చల్ల ప్రసాద్, ఎంపీఓ కర్ణాకర్‌రెడ్డి, ఏపీఓ విజయలక్ష్మి ఏపీఎం ఆకుతోట ప్రభాకర్‌తో పాటు ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీసిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, ఎమ్మార్పీలు, సీసీలు, వీవో అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-వేలేరు



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి పాపన్న జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించగా సంఘం మండల అధ్యక్షుడు గడ్డం వీరన్న గౌడ్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు మోడెం రాజేందర్ గౌడ్, కత్తి సాంబ రాజుగౌడ్, సారా వెంకటేష్‌గౌడ్, జనగాని సాయికుమార్ గౌడ్, బైరు కుమార స్వామి, బైరి శ్రీనివాస్ సారా సుమన్, సారా సతీష్, బొల్లికొండ రాజు, గుజ్జేటి కనకయ్య, బైర వీరస్వామి, సార రాజశేఖర్, గడ్డం రమేష్, ముంజ వెంకటేష్, వినయ్, బుర్ర రాజు, సారా నారాయణ, కత్తి రాజేష్‌లు పాల్గొన్నారు

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఈట్యూటర్ సీనియర్ మేనేజర్ ముష్కర రాజుకుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి



సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాల్‌మార్క్ లెర్నింగ్ ల్యాబ్స్ ఈట్యూటర్ సీనియర్ మేనేజర్ ముష్కర రాజుకుమార్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను కళాశాల డైరెక్టర్లు జక్కులు రాజు యాదవ్, గట్టయ్యయాదవ్, నూనావత్ శ్రీనివాస్‌నాయక్‌లు ప్రారంభించారు. ఈ సం దర్భంగా ప్రముఖ అన్‌లైన్ అసెస్‌మెంట్స్ ప్లాట్‌ఫాం హాల్‌మార్క్ లెర్నింగ్ ల్యాబ్స్ ఈట్యూటర్ సీనియర్ మేనేజర్ ముష్కర రాజుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పోటీ పరీక్షలు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్షల కోసం సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. అనంతరం డైరెక్టర్లు జక్కుల రాజుయాదవ్, గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వకపోతే విద్యార్థులు వెనకబడిపోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే సాంకేతక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సమావేశానికి తరలిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సుబేదారి



పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశానికి హనుమకొండ జిల్లా నుండి 457 మంది ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన 10 బస్సులను శుక్రవారం ఉదయం 8 గంటలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటొరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల నుండి ఉపాధ్యాయులు, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ యాజమాన్యాలకి చెందిన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహ్మద్ అబ్దుల్‌హై, డిఆర్డిఏ అడిషనల్ పిడి శ్రీనివాసరావు, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారులు బి రాధ, జెండారిక్విటీ కోఆర్డినేటర్ సునీత ,కార్యాలయ సూపరిండెంట్లు శారద, శైలజ, డీఈవో సిసి కుమారస్వామి, పలువురు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించాలి

- కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-నయీంనగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను వేలం వేస్తూ దేశ సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించబోతుందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం టి.ఉప్పలయ్యఅధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన పాలడుగు భాస్కర్ మాట్లా డుతూ సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును (మంచిర్యాలజిల్లా) కూడా వేలంలో పెట్టిం దని, సింగరేణి కూడా ప్రైవేటు సంస్థలతో పోటీపడాలని అంటున్నదని ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తుందన్నారు. తెలంగాణలో బొగ్గు బ్లా కులను సింగరేణికే కేటాయించాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని, సింగరేణి బొగ్గుబ్లాకుల సాధన కోసం సీఐటీయూ ఉద్యమిస్తుందన్నారు. బొగ్గుగనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ గోదావరి నదీపరివాహక ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాకులను గుర్తించి బొగ్గుఉత్పత్తి చేస్తుందన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో కూడా సింగరేణి సంస్థ బొగ్గు తవ్వకాలు చేపట్టాలి కానీ వేలంపాట ద్వారా దక్కించుకోవాలని బీజేపీప్రభుత్వం అంటుందని గతంలో ఇలాగే నాలుగుబొగ్గు బ్లాకులను బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించిందని బొగ్గు బ్లాకులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత రానున్నకాలంలో సింగరేణి బలహీనపడి మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. సింగరేణి ప్రాంత ప్రజలతోపాటు తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ఈ ప్రయత్నాలనుప్రజలు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 75వేలమంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల నిరంతర శ్రమ, అధికారుల కృషితో సింగరేణికి లాభాలు వస్తుండగా దానిని ప్రైవేటీకరణ చేయడం ప్రజాసంపదను లూటీ చేయడమేనన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తుందని భాస్కర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగులరమేష్, ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి, బొట్లచక్రపాణి, పుల్ల అశోక్, కె.ఐలయ్య, బొల్లారం సంపత్, ఎస్.మొగిలి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- పోరాడితేనే సమస్యల పరిష్కారం
- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అర్హులైన ప్రతీ పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జితేందర్, అంబేద్కర్, నగర్ ప్రజలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ స్థానిక ప్రజలకు ఇవ్వాలని హనుమకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను బొట్ల చక్రపాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సొంత ఇంటి కలసాకారం తెలంగాణ ప్రభుత్వం వల్లనే సాధ్యమని నమ్మి ఉన్న గుడిసెలు తీసివేసి ఇంటి నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకుంటే బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఇంటి కల కలగానే మిగిలిపోయిందన్నారు. రాష్ట్రంలో 10 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టి ప్రతి పేదవాడికి ఇండ్లు ఇస్తామని చెప్పి పదేళ్ల పరిపాలనలో కట్టిన డబుల్ బెడ్ రూములు ప్రజలకు పంపిణీ చేయకపోవడంతో పందుల దొడ్లుగా మారాయని, సొంత ఇల్లు కల నెరవేరకుండానే అనేకమంది చనిపోయారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లనిఇవ్వడానికి కొత్త జీవో ల పేరుతో కాలయాపన చేస్తుందని వెంటనే అక్కడి నుండి ఖాళీ చేసిన స్థలంలో 594 ఇండ్లను అర్హులైన ప్రతి పేదవాడికి ఎలాంటి ఆంక్షలు లేకుండా పంపిణీ చేసి సొంతింటి కల సాకారాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. అదేవిధంగా జితేందర్‌సింగ్‌నగర్, అంబేద్కర్‌నగర్, గుడిసెవాసుల న్యాయమైన డిమాండ్ ఇండ్ల పంపిణీ విషయంపై అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి మద్దతుగా నిలుస్తామని ఒకవేళ లేనియెడల 1066 సర్వే నంబర్‌లోని 22 ఎకరాల భూమిని సీపీఐ(ఎం) అప్పుడున్న నగర కార్యదర్శి జి.రాములు కాపాడి వేలకోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించిందని ప్రజలకి ఇల్లు లేని నిరుపేదకు ఇవ్వాలని అనేక సందర్భాల్లో కలెక్టర్లకి రెవెన్యూ అధికారులకి దరఖాస్తులు పెట్టించి ఇండ్లు మంజూరు చేయాలని చెప్పిన ఘనత సీపీఐ (ఎం)దేనని, పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి పేదవాడికి భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులని కాపాడటం కోసం భూమిని కాపాడిన ప్రజలకు అన్యాయం జరిగితే గత ప్రభుత్వం అనుసరించిన విధానాలని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తే కాలనీల ప్రజలకు మద్దతుగా నిలవడంతో పాటు కచ్చితంగా ఆందోళనలో పోరాటాలను ఉధతం చేస్తామన్నారు. అక్కడ నివాసం ఉంటున్న గుడిసెవాసులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్, మంద సంపత్, కాలనీ అధ్యక్షులు ఓరుగంటి స్వామి, ఎర్ర చంద్రమౌళి, కొయ్యాడ కష్ణ, సౌర రఘు, దరిగి రమేష్, మామిడి సుధాకర్, గద్దెపాటి సాయికుమార్, మామిడి రమేష్, గణపతి, గూగులోత్ శ్రీనివాస్,ఎర్ర రూప, సమ్మక్క మల్లిక, అనిల్, శిల్ప, కోమల, తదితరులు పాల్గొన్నారు.

వైబ్రాంట్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



నవతెలంగాణ-నయీంనగర్

ప్రభుత్వ అనుమతి లేకుండానే అకాడమీ పేరుతో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థి మతికి కారణమైన వైబ్రాంట్ అకాడమీ యాజమాన్యంపై క్రిమినల్ కేసునమోదు చేసి అకాడమీని మూసివేయాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా నడుస్తున్న అకాడమీలు, విద్యా సంస్థల పట్ల అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం వల్లే యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఫీజుల వసూలుమీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలమీద లేకుండా పోతుందన్నారు. యజమాన్యాలకు డబ్బులు, ర్యాంకులే తప్ప విద్యార్థుల సంక్షేమం గురించి పట్టదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇన్ని రోజుల నుంచి గుర్తింపు లేకుండా నడుస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అనుమతి లేని విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించడంవల్ల నష్టపోతారని తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైబ్రాంట్ అకాడమీ మూసివేసి అందులో ఉన్న విద్యార్థులకు న్యాయంచేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘటన జరిగినప్పుడే అధికారులు హడావిడిచేసి తర్వాత మరిచిపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రైవేటు యజమాన్యాలు రెచ్చిపోతున్నాయన్నారు.

ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థి మృతిపై విచారణచేపట్టి యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ అధ్యక్షులు నోముల కిషోర్, ఉపాధ్యక్షులు మంద సుచందర్,సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, అశోక్, నవీన్‌లు పాల్గొన్నారు.

గుడుంబా అమ్మితే కఠినచర్యలు తప్పవు : ఏసీపీ

నవతెలంగాణ-ఆత్మకూరు



నాటుసారాను తయారు చేసినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ మెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో మండలంలోని ఆయాగ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయదారులతో సీఐఆర్.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ హాజరై మాట్లాడుతూ గుడుంబాను అమ్మడం మూలానా యుక్తవయసులో ఉన్న కుటుంబాలు భయంకరమైన రోగులతో టిబి, క్యాన్సర్, లాంటి వ్యాధులకు గురై మరణిస్తున్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడుంబా వల్ల గ్రామాల్లో నిత్యం భార్యభర్తల గొడవలతో కుటుంబాలు విడిపోతున్నాయి. మరికొందరు గుడుంబకు బానిసై నిండు జీవితాలు బలైపోతున్నాయి. గుడుంబా అమ్మడం మానేయకపోతే వారికి రేషన్ కార్డులు, కరెంట్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు బంద్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

గుడుంబా అమ్మకాలపై ప్రభుత్వం చాలా ఆగ్రహంగా ఉందన్నారు. మీకు ఆర్థిక తోడ్పాటు ఇవ్వడానికి ప్రభుత్వపరంగా సహాయం చేయడానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. నేటి నుండి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో మళ్లీ ఎవ్వరైనా గుడుంబా అమ్మినట్లు తెలిస్తే వారిపై పిడియాక్ట్ కేసులు పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు. అనంతరం ఇక నుండి గుడుంబాను అమ్మకాలు చేయమని వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర తహశీల్దార్‌లు జగన్ మోహన్‌రెడ్డి, జ్యోతి వరలక్ష్మి దేవి, పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మకూరు ఎస్సై ప్రవీణ్, దామెర ఎస్సై కోండా అశోక్, విద్యుత్ ఏఈ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాకతీయ ట్రై సిటీ ప్రైవేట్ హాస్టల్స్ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నగరంలో నూతనంగా ఏర్పడిన కాకతీయ ట్రేస్ సిటీ ప్రైవేట్ హాస్టల్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షుడిగా కొలుగూరి సుగుణాకర్‌రెడ్డి, అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేష్ రాసరి, కోశాధికారి చింతల నాగరాజు, నరహరి ఇంద్రసేనారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ హాస్టల్లో ఉండే విద్యార్థులకు హాస్టల్స్ ఓనర్స్ అయినా తాము తల్లిదండ్రులుగా వ్యవహరించి వారి బాగోగులు చూసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడం కవిత, సరస్వతి సుమన్, వంగ ప్రశాంత్ గౌడ్, రమాదేవి, లక్ష్మీ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ నిధులను రైతులకు అందజేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 10లోపు మొదటి దశలో మంజూరైన రుణమాఫీ నిధులను రైతులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీసమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ మొదటి దశలో రుణమాఫీపొందిన రైతుల్లో రెన్యువల్ కానీ వారిని గుర్తించి వ్యవసాయ శాఖఅధికారులతో సమన్వయం చేసుకొని త్వరగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బ్యాంకులవారీగా సమీక్ష చేస్తూ ఎస్‌బీఐ, యుబిఐ, ఏపీజీవీబీ లాంటి బ్యాంకులు అధిక సంఖ్యలో రుణమాఫీ ఖాతాలు కలిగి ఉన్నందువల్ల అదనపు సిబ్బందిని కేటాయించి 15వ తేదీలోపు రెండవ విడతల్లో మంజూరైన రైతుల ఖాతాలను రెన్యువల్ చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు విడతల్లో కలిపి సుమారు 37, 000 మంది రైతులుకు లబ్ధిపొందగా బ్యాంకర్స్ 8500 మాత్రమే రెన్యువల్ చేశారని తెలిపారు. ఇకపై రోజువారి సమీక్షలో ప్రతిరోజు నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. మహిళా శక్తి పథకం గురించి బ్యాంకర్లకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువల్ల బ్యాంకర్ల సహకరించాలని కోరారు. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలను లక్షాధికారులను చేసే ఉద్దేశంతో వారికి మండల సమాఖ్య స్త్రీ నిధి ,బ్యాంకర్ల ద్వారా వివిధ రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. బ్యాంకర్లు తమ పథకాలు ద్వారా సబ్సిడీని కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా శక్తి పథకంలో 14 రకాల కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాలకు బ్యాంకులు తప్పకుండా రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

బీసీల వాటా బీసీలకు దక్కాల్సిందే

నవతెలంగాణ-హసన్‌పర్తి



రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కుల ప్రకారం బీసీల వాటా బీసీలకు దక్కా ల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్ డిమాండ్ చేశారు. హసన్‌పర్తి అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీ సంక్షేమ సంఘం హసన్ పర్తి ఆధ్వర్యంలో ఆగస్టు 7న పంజాబ్ లోని అమతసర్ లో జరిగే జాతీయ ఓబీసీ 9వ మహాసభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 10 వేల మంది ముఖ్య డెలిగేట్స్ తో పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లో జాతీయ ఓబీసీ 9వ మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని బీసీలను వంచించిన రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు మారం కొమురయ్య ఆరెల్లి చేరాలు, పద్మశాలి సేవా సంఘం నాయకులు ఎలిగేటి వెంకటేశ్వర్లు, సాంబయ్య రమేష్, నేదునూరి కుమారస్వామి, బరపటి చంద్రయ్య కుంబార్కార్ అశోక్, కుమారస్వామి,తాళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమైనపుడే అధికారులకు గుర్తింపు

నవతెలంగాణ-శాయంపేట



ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ సర్పంచ్ ఆకుతోట రాజేష్ అన్నారు. మండలంలోని నేరేడుపల్లిలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాయికంటి రాజు బదిలీ సన్మాన కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి రాయపురపు రాధిక అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆకుతోట సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజేష్‌లు పాల్గొని రాజు చేసిన సేవలను కొనియాడి పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బొమ్మన రమేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు పల్లె మొగలి, మాజీ ఉపసర్పంచ్ పల్లె లక్ష్మయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్‌లు బలవంతుల మల్లికార్జున్, పరికరాల తిరుపతిలు పాల్గొన్నారు.

ట్రెజరీ డీడీ ఆకవరంను కలిసిన టీఎన్జీవోస్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా ఖజాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆకవరం శ్రీనివాస్ కుమార్‌ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, ఖజానాశాఖ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, కేంద్ర సంఘం నేతలు శ్యాంసుందర్, కత్తి రమేష్, మోయిజ్, లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు రాజేష్ ఖన్నా, కుమారస్వామి, గౌతమ్, ప్రణయ్, పథ్వి, రామస్వామి తదితరులు అభినందనలు తెలియజేశారు.

మా పంట పొలాలను రక్షించండి

- ఎన్‌హెచ్ అధికారులకు రైతుల మొర

నవతెలంగాణ-హసన్‌పర్తి



మా పంట పొలాలను రక్షించాలని నేషనల్ హైవే అధికారులను రైతులు వేడుకుం టున్నారు. మండలంలోని హసన్‌పర్తి నుంచి గంటూర్‌పల్లి వెళ్లే ప్రధాన రహదారిపై నేషనల్ హైవే వారు నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వల్ల చుట్టు పక్కల రైతులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల వల్ల వర్షపు నీరు బ్రిడ్జి సమీపంలో నిలువ ఉండడం వల్ల పంట పొలాల్లోకి వరద నీరు చేరి పంటలు నష్టపోవాల్సి వస్తుందని బాధిత రైతులు తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఎన్‌హెచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని దీంతో పంట సాగుచేసుకునే రైతులు ఇబ్బందులు పడుతున్నారని తలలు పట్టుకుంటున్నారు. బ్రిడ్జివల్ల వరద నీరు వ్యవసాయ భూములలోనే నిలువ ఉండడంతో పంటలు మురిగి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు తక్షణమే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించి వరద నీరు నిలువకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

గుడుంబా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

.జిల్లాలో గుడుంబా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో గుడుంబా స్థావరాలపై ఎస్పి గారి ఆదేశాలతో ఏక కాలంలో పోలిసు, ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో 1620 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, ఏడుగురిపై కేసు నమోదు చేయగా, కాటారం సబ్ డివిజన్ పరిధిలో 1200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసంతో పాటు, 33 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, సంబధిత వ్యక్తులపై 10 కేసులు నమోదు చేసినట్లు ఎస్పి గారు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత పదార్థాలు క్రయవి క్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పల్లెలను పట్టి పీడిస్తున్న గుడుంబాను అరికట్టడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. గుడుంబా సంబంధిత సమాచారాన్ని తమ పరిధిలోని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

'గుడుంబా తయారీ, విక్రయం నేరం '



నవతెలంగాణ-గణపురం

మండలంలో గుడుంబా తయారుచేసినా విక్రయించినా నేరమని, చట్టపరమైన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామంలో ములుగు ఎక్సైజ్ ఎం ఐ లింగాగౌడ్‌తో కలిసి పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది గుడుంబా స్థావరాల పై దా డులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత గృహాలలో సోదాలు నిర్వహించి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై మాట్లాడుతూ నాటుసారా,నల్ల బెల్లం, గుడుంబా నిర్మూలనకై ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లేదని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ అవసరమైతే పీడీ ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చ రించారు. అనంతరం గ్రామస్తులచే ఇకముందు తాము గుడుంబా తయారు చేయబోమంటూ ప్రతిజ్ఞ చేయించారు. హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్‌లు సునీల్, మౌనిక, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ పోలీస్ సిబ్బంది నేతాజీ, సందీప్, శ్రీను, రుక్సానా, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు


కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మావోయిస్టులకు ఎవరు సహకరించొద్దని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ అన్నారు. మావోయిస్టుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న తాడిచెర్ల-ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జిపై విస్తతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల నుంచి వెళుతున్న ద్విచక్ర ఇతర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రైవింగ్, వాహనాల పత్రాలను పరిశీలించి, అనుమానితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అసాంఘిక వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మద్యం,గంజాయికి అలవాటై జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా మద్యం సేవించినట్లుగా తెలిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మట్టిలో మాణిక్యం...

అలకనంద రాథోడ్‌కు గౌతమి నంది అవార్డు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నత్య కళాకారిని బేబీ అలకనంద రాథోడ్ భూపాలపల్లి పట్టణంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతోంది. భరత నాట్యం పట్ల తనకున్న ఆసక్తిని చూపుతూ గత రెండు సంవత్సరాల నుండి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలల్లో పాల్గొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయి, పలు రకాల అవార్డులను సొంతం చేసుకుని మట్టిలో మాణిక్యంగా నిలుస్తోంది. 2024 ఉగాది పురస్కారం అందుకుని ప్రముఖుల ప్రశంసలు పొందింది. ఈ నేపథ్యంలో 2024 మే నెలలో హైదరాబాద్ లో గౌతమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి సాంస్కృతిక నత్యకళ ప్రదర్శన పోటీలలో పాల్గొని గౌతమి అవార్డుతో పాటు జాతీయ స్థాయి ఐకాన్ అవార్డుకు ఎంపికయ్యారు. జులై 28 ఆదివారం హైదరాబాద్ చిక్క డపల్లి త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రదా నోత్సవంలో ప్రముఖ తెలంగాణ సంఖ్యా శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత దైవజ్ఞ శర్మ అవార్డును ప్రదానం చేశారు. శుక్రవారం ఆమెను పలువురు అభి నందించారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గౌతమేశ్వర గోసం రక్షణ సమితి చైర్మన్ విద్యాసాగర్, విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి చైర్మన్ ఎస్విఆర్, మన మంథని వెబ్సైట్ డైరెక్టర్ అవదానుల హరిప్రసాద్,విశ్వహిందూ పరి షత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, ఉజ్వల, ఎస్ సిసి ఎల్ కోండి కుమార్‌ఏమాధవి, ఎస్ సిసి ఎల్ పోషమల్లు, డాక్టర్ శివానంద్‌ఏశ్వేత, నాని మాస్టర్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రేరణ వ్యాసరచన జాతీయ స్థాయి పోటీలకు జూకల్ విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-చిట్యాల

జాతీయస్థాయి వ్యాసరచన ప్రేరణ పోటీలకు జూకల్ ప్రభుత్వ పాఠ శాల విద్యార్థి ఎంపిక అయినట్టు జూకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లా డుతూ గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 6వరకు జరిగే జాతీయస్థాయి వ్యాసరచన పోటీలకు భూపాలపల్లి జిల్లా నుంచి మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వతరగతి విద్యార్థినీ కొడారి స్రవంతి ఎన్నికైనట్లు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణగైడ్ టీచర్ సాదు మమత, ఉపాధ్యాయులు రాధికా రాణి, ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప, ఎండీ రఫీ రూపశ్రీ, పి రవీందర్, జి శ్రీనివాస్, యోగానంద చారి, రామకష్ణ, ప్రసాద్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

గ్రామీణ యువకుడికి తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ పురస్కారం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రానికి చెందిన చిన్మయి ఫోటో స్టూడియో నిర్వాహకులు, ఉమ్మడి వరంగల్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు వర్ధమాన ఫోటో గ్రాఫర్ పంతకాని రాజు తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ అవార్డుకు ఎంపిక అయ్యారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగస్టు 19న తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ వారు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. ఒరిస్సాలోని గిరిజన తెగ "బొండా" మహిళల జీవన సంస్కృతీ, సంప్రదాయాలపై తీసిన ఛాయాచిత్రానికి గాను ఈ అవార్డు లభించనుంది. దేశంలోని నిష్ణాతులైన 125 మంది ఆర్ట్ ఫోటోగ్రఫీ కళాకారులకు చెందిన 600 ఛాయా చిత్రాలు ఈ పోటీలో పాల్గొన్నాయని, అందులో తాను తీసిన ఛాయాచిత్రం ఈ పురస్కారానికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు శుక్రవారం విలేకరులకు తెలిపారు. తనను ఎంపిక చేస ప్రోత్సహించిన తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ అధ్యక్షులు రావులపల్లి సునీత, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, అకాడమీ కార్యదర్శి బండి వెంకటరమణకు పంతకాని రాజు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతుల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం చేపట్టిన విషయం విధితమే. ఇందులో భాగంగా శుక్రవారం కాటారం ఏడిఏ నాగరాజు ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని మండలంలోని కొయ్యూర్ సబ్ స్టేషన్ పరిధిలో చేపట్టారు. దబ్బగట్టు పొలాల్లో పాడైన ఎల్టిపిన్ ఇన్స్ లేటర్లు, రీప్లేస్‌మెంట్ లూజ్ లైన్ల విద్యుత్ తీగలను మరమ్మతులు చేపట్టినట్లు మండల విద్యుత్‌శాఖ ఏఈ సంపత్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి



● సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, భూపాల్

నవతెలంగాణ-గణపురం

సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సకల జనుల సమ్మె వలే పార్టీల కు అతీతంగా ముందుకు రావాలని, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, భూపాల్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర గురువారం రాత్రి భూపాలపల్లికి చేరుకోగా, శుక్రవా రం ఉదయం 7 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుండి గణ పురం మండలం బసవరాజు పల్లి, 8 ఇంక్లైన్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని ఓపెన్ కాస్ట్ 2వ గనిలో ఏర్పాటుచేసిన గేటు మీటింగ్‌లలో వారు మాట్లాడుతూ... ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే విధంగా కుటుంబాలు సైతం ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సింగరేణి బలహీనపడతే ఉనికిని కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వాటాదారులుగా ఉండి కూడా సింగరే ణిని భవిష్యత్తు లేకుండాచేస్తున్నారని తెలిపారు. కేవలం సిం గరేణి ద్వారా వచ్చే డివిడెంట్ లాభాలను తీసుకోవడంలో చూపే శ్రద్ధ కొత్త బొగ్గు బ్లాక్లను కేటాయించి, సంస్థ భవిష్య త్తును కాపాడి, మరి కొంతమందికి ఉపాధినికల్పించాలని దృ ష్టితో చూడడం లేదని వారు విమర్శించారు. మంచిర్యాల రా మకృష్ణాపూర్‌లో మూడేళ్ల మొత్తం బావులు మూతపడ్డాయని తెలిపారు. శ్రావణపల్లి వేలంపాటకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తో సహా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హాజరై రిబ్బన్ కట్ చేశారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే నని విమర్శించారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లా మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లా యీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు,భూపాలపల్లి బ్రాంచ్ కార్య దర్శి కంపేటి రాజయ్య, నాయకులు ప్రసాద్, రాజయ్య రాజేందర్, రహీం, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

రాజకీయ యాత్ర కాదు... సింగరేణి పరిరక్షణ యాత్ర

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సీపీఐ(ఎం) చేపట్టిన బస్సు యాత్ర కేవలం సింగరేణి పరిరక్షణ కోసం మాత్రమేనని, మిగిలిన రాజకీయ పార్టీలు, సంఘాల మాదిరిగా ఎన్నికల సమయంలో స్వార్థపూ రితంగా వ్యవహరించే యాత్ర కాదని కార్మికులు సీపీఐ(ఎం), సీఐటీయూ నిబద్ధతను గుర్తెరగాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు భూపాల్ అన్నారు. శుక్రవారం భూపాల పల్లి ఏరియాలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రలో భా గంగా కేటీకే-5గని ఆవరణలో సింగరేణి కాలరీస్ ఎంప్లా యీస్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన హాజరై మాట్లాడారు . కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 67 బొగ్గు బ్లాకులను వేలానికి పెట్టడం తెలంగాణలోనిబ్లాకులను వేలం నుండి తొలగించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 29న బెల్లంపల్లిలో సిం గరేణి పరిరక్షణ యాత్ర చేపట్టామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రూపంలో సింగరేణికి ప్రైవేటీకరణ అనే భూతం పొంచి ఉన్నదని అన్నారు. ఈ ఉపద్రవాన్ని కార్మికుల గుర్తిం చి సింగరేణి పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపుని చ్చారు. ప్రైవేటీకరణ అయితే పరిస్థితులు ఎలా ఉంటాయో తాడిచర్ల ఓసి పరిస్థితులే నిదర్శనం అన్నారు. 100 సం వత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ కేంద్ర వాటా 49 శాతం, రాష్ట్రం వాటా 51 శాతం కలిగి ఉండడమే కాక ప్రస్తు తం 39వేలమంది పర్మినెంట్ కార్మికులు, 26,600 మంది కాంట్రాక్ట్ కార్మికులు, స్టాఫ్ పదివేల మంది మొత్తం కలిసి సుమారు 75వేలమంది కార్మికులు, ఈ సంవత్సరం సుమా రూ.3000 కోట్ల లాభాలతో సహా ప్రతి సంవత్సరం 1996 నుండి లాభాలు గడిస్తున్నదన్నారు. 14 సంవత్స రాలుగా సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి 37 వేల కోట్ల రూపాయలు, రాష్ట్రానికి 33 వేల కోట్ల రూపాయలు చెల్లిం చిందని అన్నారు. అయినప్పటికీ సింగరేణి కష్టకాలంలో బ యట బ్యాంకుల దగ్గర అప్పులు అప్పులు తెచ్చి కార్మికులకు జీతాలు, లాభాలు చెల్లించే క్రమంలో ఒక్క రూపాయి కూడా ఆదుకున్న పాపాన పోలేదని తూర్పారబట్టారు. కేంద్ర బొగ్గు గల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివిధ రకాల డ్రామాలకు తెర లేపుతున్నారని ఆక్షేపించారు. ప్రస్తుతం సింగరేణిలో 40 గనులు నడుస్తుండగా 2030 వరకు 20 గనులు మూతపడనున్నాయని అన్నారు. తద్వారా సిం గరేణి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో శ్రావణపల్లి, సత్తుపల్లి బొగ్గు బ్లాక్ లను వేలం ద్వారా అనేక కుట్రల ఫలితంగా అరబిందో ఫార్మా కంపెనీ, ఏఎంఆర్ కంపెనీలకు కట్టబెట్టిన కెసిఆర్ కుట్రను బహిర్గతం చేశారు. అయినప్పటికీ అవి నేటికీ కూడా తట్టెడు బొగ్గును తీయలేకపోయాయని వివరించారు. వెంటనే వాటిని బేషరతుగా సింగరేణికి అప్పగించాలని కోరారు. తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో వలె సింగరేణి కార్మికులకు పెర్క్స్ అల వెన్స్ యాజమాన్యం భరించాలని, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్ మాట్లా డుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కా కుండా వేలం రూపంలో 100, 150,200 లక్షల కోట్లు సం పద కలిగిన ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి పెట్టడానికి మొగ్గు చూపడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ముం దు సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకించిన రాహుల్ గాం ధీ, ఇతరత్రా పార్టీలు ఎన్నికలయ్యాక ఈ విషయంపై నోరు మెదపకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకదాని వెనుక ఒకటి విద్యా వైద్యం అన్నీ కూడా ప్రైవేటీకరిస్తూ ప్రజలను, వ్యవస్థలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని కోటి కుటుంబాలు, నాలుగు కోట్ల ప్రజలు ఈ కుట్రలు తిప్పి కొట్టే భాగంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాట్ల పనులను

● జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలన

నవతెలంగాణ-గణపురం

నేడు శనివారం జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మైలారం గుట్టపై శంకుస్థాపన చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్ వద్ద జరుగుతున్న స్టేజ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని పరిశుభ్రం చేసి వాటర్ ప్రూఫ్ టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. మంచినీరు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుటకు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎలాంటి అంతరాయం రాకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో మంగిలాల్, డీఎస్పీ సంపత్ రావు, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములకు పరిహారం ఇవ్వాలి

మాజీ జెడ్పీటీసీ గొనె శ్రీనివాసరావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఓసిపికి డేంజర్ జోన్ 500 మీటర్ల దూరంలో ఉన్న ఇండ్లకు, భూములకు వెంటనే పరిహారం,పునరావాసం కల్పిం చాలని మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని,జెన్కో అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం భూనిర్వాసితులతో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ముఖ్య మంత్రిగా,మంథని ఎమ్మెల్యేగా పుట్ట మాధుకర్ ఉన్నప్పుడు జెన్కో సిఎండి వద్దకు నిర్వాసితులను తీసుకెళ్లి పరిహారం ఇప్పించారని గుర్తు చేశారు. 2024 ఫిబ్రవరి నెలలో మాజీ ఎంపిటిసి రావుల కల్పనమొగిలి ఆధ్వర్యంలో నిర్వాసితుల పరిహారం వెంటనే చెల్లించాలని శాంతియుత ఆందోళన కార్యక్రమం చేపడితే కొయ్యురు పోలీసులు అదుపులో తీసుకున్నట్లుగా తెలిపారు. జెన్కో సిఈ సిద్దయ్య జున్ నెలలో పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇంతవరకు పరిహారం ఊసే లేదన్నారు. జెన్కో అధికారులు నిర్వాసితులకు పరిహారం అందించకుంటే పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ మాజీ ఎపిటిసి రావుల కల్పన మొగిలి,భూనిర్వాసితులు అక్కపాక సమ్మయ్య, తాండ్ర మల్లేష్, అర్ని సత్యనారాయణ,బొబ్బిలి రమేశ్ ,బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రావు, కామ బాపు దేవరనేని రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గలోని గాంధీనగర్ గుట్టపైన సుమారు 60 ఎకరాల స్థలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని అన్నారు. వంద పడకల హాస్పిటల్ లో డ్రగ్ స్టోరేజీ భవనాన్ని ప్రారం భిస్తారని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లావ్యాప్తంగా జరుగు తున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం లో పాల్గొంటారని అన్నారు. నాయ కులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ సీడీపీఓ ప్రాజెక్ట్ పరిధిలో బెగళూరు గ్రామంలో శుక్రవారం సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలపై అంగన్వాడి టీచర్ల సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తల్లిపాల ప్రత్యేకతపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివ రించి సరైన సమయంలో చిన్నారులకు పాలు అందించాలని అన్నారు. పురిటి బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని తద్వారా బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, స్వరూప సుజాత, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

నవతెలంగాణ-చిట్యాల

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. సూపెర్‌వైజర్ జయప్రద పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు. అనంతరం గోరింటాకు ఉత్సవం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, అరుణదేవి, భాగ్యమ్మ సుజాత, జ్యోతి 30 మంది టీచర్స్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం-1లో....

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ఆదిమూల దేవకమ్మ ఆధ్వర్యం లో తల్లిపాల వారోత్సవాలు శుక్రవా రం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చారు. తల్లిపాల విశిష్టతను వాటి ప్రాముఖ్యతను బాలింతలకు వివరించారు. తల్లిపాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అంగన్వాడీ టీచర్ దేవకమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలి : సీపీఐ

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

గుడిసె బాసులకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా భగత్ సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి నెంబెర్లు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మున్సిపాలిటీ కార్యాల యం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సిపిఐ పార్టీ కార్యాలయం రావినారాయణరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూపాలపల్లి పట్టణంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న భగత్ సింగ్ కాలనీవాసులకు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో పోలీసులు చేరుకొని సీపీఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు. ఈ కా ర్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు కొరిమి సుగుణ, క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పీక రవికాంత్,మరాఠీ తారావు,అరబోయిన వెంకటేష్, యాకూబ్ పాషా, పొన్నగంటి లావణ్య, గోలి లావణ్య, వనిత, సంధ్య, రజిత, శ్రీలత, రాజేశ్వరి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

35శాతం లాభాల వాటాను ప్రకటించాలి

బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

2023-24 సింగరేణి గడించిన లాభాల్లో 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గని ఆవరణంలో పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గేట్ మీటింగ్‌కు ముఖ్య అతిథి గా ఆయన హాజరై మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని, గతంలో బిఆర్ఎస్ హయాంలో వేలం పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన సత్తు పల్లి , శ్రావణపల్లి గనులను కూడా బేషరతుగా సింగరేణికే అప్పగించాలని అన్నారు. వేలంతో సంబంధం లేకుండా తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను అపార అనుభవం కలిగిన ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని, సింగరేణి నిధులను విచ్చలవిడిగా ఖర్చు చేసి ఇష్టానుసారంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు రాకుంటే సింగరేణి మనుగడ కు ప్రమాదమని వెంటనే నూతన గనులను ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణిలో ఇంటర్నల్ కార్మికులతో మాత్రమే సింగరేణిలో ప్రమోషన్స్ కల్పించాలని అన్నారు. కార్మిక సమస్యలపై నిరంతరం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శి లు ఎండి ఆసిఫ్ పాషా,సుధాకర్ రెడ్డి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, పి. నారాయణమూర్తి, యు. కుమార్ స్వామి, ఎన్. సత్తి, వి. రాజేందర్, జొన్న రాజు, కే .తిరుపతిరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, సాయి తేజ, బెల్లం శ్రీనివాస్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల అక్రమ అరెస్టు సరికాదు



నవతెలంగాణ-బచ్చన్నపేట

సర్పంచుల పెండింగ్ బిల్లను తక్షణమే విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని సర్పంచ్ ల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని వెళ్లకుండా సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైంది కాదని మాజీ సర్పంచులు నరెడ్ల బాల్ రెడ్డి వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. సర్పంచ్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని శాంతియుతంగా నిర్వహించబోయే కార్యక్రమాన్ని విఘాతం కలిగించడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచులను ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో ముశిని రాజు తాతిరెడ్డి శశిధర్ రెడ్డి మహమ్మద్ ఆజాం శివరాత్రి రాజనర్స్ కోనేటి స్వామి పర్వతం మధు ప్రసాద్ తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచ్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం కూడా కల్పించకుండా సర్పంచులను అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి అన్నారు. మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు రావాల్సిందన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రిజర్వాయర్ల అవినీతిపై విజిలెన్స్‌ను ఆశ్రయిస్తాం



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ జరిగిన అవినీతిపై విజిలెన్స్‌ను ఆశ్రయిస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గల బిజెపి కార్యాలయంలో బిజె పి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి చెన్నూర్ రిజర్వాయర్ల పనులకు శంకుస్థాపన చేసి సుమారు 20 ఏళ్ల గడుస్తున్నప్పటికీ నేటికీ పనులు పూర్తి కాలేదని తెలిపారు. 2020-21 లో కమిషన్ల కక్కుర్తి కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాత కాంట్రాక్టర్‌ను రద్దు చేయించి రూ.100 కోట్లను అదనంగా మంజూరు చేయించి కొత్త కాంట్రాక్టర్కు పనులు అప్పగించి పది శాతం కమిషన్ దండుకున్నాడని విమర్శించారు. దీంతో పాలకుర్తి నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందక నష్టపోతున్నారని తెలిపారు. పనులను పూర్తి చేయకుండానే నాటి నేటి ప్రభుత్వాలు జాప్యం చేస్తూ కమిషన్ల కోసం వందల కోట్లు కేటాయించాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. రిజర్వాయర్లపై విజిలెన్స్ కమిషన్‌తో పాటు లోకాయుక్తను ఆశ్రయిస్తామని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రిజర్వాయర్ల అభివద్ధి కోసం 100 కోట్లు కేటాయించాలని కోరుచున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని 250 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, నాయకులు కడుదుల నిరంజన్ రెడ్డి, చింత సజన్, పులిగిల్ల ఉపేందర్, పెనుగొండ సోమేశ్వర్, మారం రవికుమార్, కమ్మగాని నాగేష్, ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా హెల్పింగ్ హాండ్స్ చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని లక్ష్మీనారాయణ పురంకు చెందిన గూడ జయలక్ష్మి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మతురాలి భర్త కూడా రవీందర్, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఎడవెల్లి సోమేశ్వర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో దొంగల బీభత్సం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి రూ.1లక్ష నగదు, 8 తులాల బంగారం చోరీ జరిగినట్లు ఎస్సై గోదరి రాజకుమార్ తెలిపారు. మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన కోదాటి ప్రమీల ఇంటిలో చోరీ జరిగినట్లు ఎస్సై పేర్కొన్నారు. కమలాపూర్, ఎల్కతుర్తి ఇన్చార్జి సిఐ హరికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని డాగ్ స్క్వాడ్ను పిలిపించి తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా తనిఖీ జరుగుతుందన్నారు. తొందరలోని చోరీ కేసును చేదిస్తామని ఎస్సై తెలిపారు.

కానిస్టేబుల్‌కు మాజీ సర్పంచ్‌ల సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీసుగా విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ రాజు కొడకండ్ల పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయినందున బచ్చన్నపేట మండల మాజీ సర్పంచులు వారికి శాలువతో సన్మానించి వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఫ్రెండ్లీ పోలీసుకు నిర్వచనం రాజు కానిస్టేబుల్ అని వారు ఇక్కడినుండి బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాల్రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మూషిని సునీత రాజు, కవిత రాజ నరసయ్య, పర్వతం మధు ప్రసాద్ ,కోనేటి స్వామి, ఖలీల్ బేగం అజాం, భవాని శశిధర్ రెడ్డి, వడ్డేపల్లి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నేలపోగులలో శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది , ఆశా వర్కర్లో వాడవాడ తిరుగుతు మురికి గుంటలపై దోమల నివారణకు మందు పిచికారి చేస్తూ , బ్లీచింగ్ పౌడర్ చెల్లిస్తూ. గ్రామంలోని ఎవ్వరికీ విష జ్వరాలు డెంగ్యూ మలేరియా జరాలు రాకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుగుణ, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపిటిసి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య ఆశవర్కులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : సీడీపీవో

నవతెలంగాణ-కొడకండ్ల

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సిడిపిఓ జయంతి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నరసగాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపించాలని మురుపాలు తాగించడం వల్ల పుట్టిన బిడ్డ దఢంగా ఉంటారన్నారు. ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నిర్మల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన తల్లులకు, అక్కడికి వచ్చిన బాలింతలకు పుట్టగానే తల్లిపాలు పట్టించాలని తల్లిపాలు పట్టించడం వలన కలిగే ఉపయోగాలను వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పిల్లలు అనారోగ్యం పాలు పడకుండా ఉంటారని సూపర్వైజర్ మనోహర తెలిపారు. పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పఠించాలని ఆమె తెలిపారు. అలాగే అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎం ఎస్ అంబిక, అంగన్వాడి టీచర్ జ్యోతి, విజయలక్ష్మి, కవిత, వనజ, రజిని, లక్ష్మీ, భాగ్య, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తల్లిపాలతో నవజాత శిశువుకు ఎంతో మేలు అని తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా మండలంలోని నమిలిగొండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం టీచర్ బి. రజిత ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి పలు సూచనలు, సలహాలు తెలిపారు. తల్లిపాలు శిశువుకు అమత తుల్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంసునీత, ఆశారాజమణి, ఆయా భాగ్య పాల్గొన్నారు.

కుల బహిష్కరణ అంటూ దుష్ప్రచారం తగదు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తాము ఎలాంటి ఆటంకం కలిగించకున్నా కుల బహిష్కరణ అనే ఆరోపణతో మండలంలోని విశ్వ నాథపూర్‌కు చెందిన గుర్రపుకుమార్ అనే వ్యక్తి తమపై అకారణంగా పోలీసులకు ఫిర్యాదు చేసి, ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదే గ్రామం, ఒకే సామాజిక వర్గానికి గుర్రపు సరోజన, గుర్రపు నరసమ్మ, బొమ్మగల్ల కొంరయ్య, గుర్రపు చంద్రయ్య, మొలుగూరి కుమార్, గుర్రపు బొందయ్య,ఎల్లయ్య, ఎల్లేష్, కొంరమ్మ గుర్రపు యాదగిరి, గుర్రపు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట విలేకరులతో మాజీ సర్పంచ్ మల్లేశంతో కలిసి మాట్లాడారు. గతంలో తమ వ్యవసాయ భూములకు అందరి సంబధిత దారి విషయంలో అవతలి వారిపక్షాన నిలిచారని అన్నారు. అంతేగాకుండా తరచూ తమపై లేనిపోని నిందలు వేస్తూ, కులబహిష్కరణ చేశారంటూ నానా తిప్పలు పెడుతున్నాడన్నారు.

విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలి



- జాతీయ ఎస్‌టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్
- చంపక్‌హిల్స్ గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శన

నవతెలంగాణ-జనగామ

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలుతీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశించారు. జనగామ జిల్లా పర్యటనలో భాగంగా ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జనగామ సమీపంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అధిక నిధులు కేటాయిస్తుందని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులతో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్డిఓ, సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని వినతి

జిల్లాలోని ఎస్టీ ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి జనగామ జిల్లా బంజారా నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బంజారా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో లంబాడ గిరిజనులు అనేక సమస్యల ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధానంగా జనగామ పట్టణ సమీపంలోని చంపక్ హిల్స్ ప్రాంతంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు ఉన్న ఆశ్రమ పాఠశాలలో సరిపడా గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సమీపంలోనే ఉన్న ప్రభుత్వ భూమిలోనుండి 5 ఎకరాలు ఆశ్రమ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తండా, గూడెంల డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు.

అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

గిరిజనులకు ఉచిత న్యాయ సలహా ఏర్పాటు చేసి, న్యాయమూర్తులను కేటాయించాలి. అసైండ్ భూములను గిరిజనులు నుండి ప్రభుత్వాలు దౌర్జన్యంగా తీసుకోవడం మానుకోవాలి అండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, బంజారా సేవా సంఘం, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, గుగులోతు లచ్చయ్య నాయక్, రెండో వార్డ్ కౌన్సిలర్ వనిత, అజ్మీర స్వామి నాయక్, లకావత్ నరేష్ నాయక్, భూక్య చందు నాయక్, ధర్మ బిక్షం, అజ్మీర సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామకు సర్వాయి పాపన్న పేరు నామకరణం చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ.రమణ



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ డిమాండ్ చేశారు. బొల్లగాని పుల్లయ్య 36వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రమణ పాల్గొన్నా రు. కల్లుగీత కార్మిక సంఘంలో పనిచేసి అమరవీరుడు దూడల నరసయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఆగస్టు 18 వరకు అమరులయాదిలో గీతన్నల చైతన్య యాత్ర బైక్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భం గా వెంకటరమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ పాద యాత్ర సందర్భంగా సభ లు, సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి వివరించనున్నట్లు తెలిపారు. కల్లు గీత వృత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. అమరుల యాదిలో పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 2 నుండి 18 వరకు 17 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్మ భిక్షం, ఎస్ఆర్.దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య, పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్దేళ్లి బుచ్చి రాములు, బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, నాయకులు జొన్నవాని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, బుషిగంపల సమ్మయ్య ఘనగాని రమేష్, మాచర్ల ప్రవీణ్, కుర్రముల సిద్దయ్య కొమురెముల పరుశురాములు, మార్క ఉపేందర్, కుర్ర రాజు, బైరగోని వెంకటయ్య బండపల్లి శంకరయ్య,, పోతుగంటి కష్ణమూర్తి, గొల్లపల్లి మురళి బాల్నే రాజయ్య బుర్ర లక్ష్మీనారా యణ, కుటి కంటి రమేష్, టిసిఎస్ అధ్యక్షులు కొర్రెముల సిద్దులు, దూడల మైసాగౌడ్, తిరుపతి, దూడల తిరుపతి, కుర్రెముల నాగభూషణం, కుర్రముల శ్రీనివాస్, పెద్ద అంజయ్య ఆంజనేయులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం బాధ్యతా యుతంగా నిర్వర్తించాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

గ్రామీణ పరిశుభ్రత, పచ్చదనం పెంపుపై అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎల్పీఓ వెంకట్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడీఓ మధుసూధన్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5నుంచి 9వరకు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతీ మూడవ శనివారం తప్పకుండా పరిసరాల పరిశుభ్రత పరిరక్షణపై ప్రతీ అధికారి తన వంతు బాధ్యతగా క్రమంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి : మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో మండల కన్వీనర్ సముద్రాల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులని గెలిపించుకోవడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. అందుకోసం సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి స్థానిక సమస్యలపై దష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్రంలో అధికారం చేపట్టే దిశగా మోడీ అనేక హామీలనిచ్చి, అధికారంలో వచ్చాక ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టిన, బడ్జెట్ కేవలం సంపన్నుల దోచిపెట్టే విధంగా ఉన్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్, మండలనాయకులు తోట రమేష్, నాగరాజు, యాదగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో భయాందోళనలో ప్రజలు

నవతెలంగాణ-పాలకుర్తి

వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ముసుగు ధరించిన దొంగలు బీభత్సాన్ని సృష్టిస్తు న్నారు. దొంగలను చాకచక్యంగా పోలీసులు పట్టుకుంటున్న సంఘటనలు మరువకముందే దొంగలు యదేచ్ఛగ దొంగతనాలకు పాల్పడడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ముసుగు ధరించిన దొంగలు శుక్రవారం ద్విచక్ర వాహనంపై వచ్చి యదేచ్ఛగా పాలకుర్తి పట్టణంలోని హరిజన కాలనీలో ఒంటరిగా జీవిస్తున్న ఎడవెల్లి ఉప్పలమ్మ ఇంట్లోకి చొరబడి నగలు తో పాటు 70000 దొంగిలించారని బాధితురాలు తెలుపుతూ బోరున విలపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని, దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బందాలను ఏర్పాటు చేస్తామని ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్ తెలిపారు.

హైదరాబాదుకు తరలిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-పాలకుర్తి

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసే సమావేశానికి ఉపాధ్యాయులు శుక్రవారం హైదరాబాదుకు తరలి వెళ్లారు. హైదరాబాదుకు బయలుదేరి వెళ్లిన ఉపాధ్యాయుల బస్సును నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

పదేళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ రెడ్డి పదోన్నతులు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరమల్ల బాబయ్య, ఇమ్మడి అశోక్, చిదురాల శ్రీనివాస్ చిట్యాల యాదగిరి, భాస్కరాచారి, పెనుగొండ రమేష్, తమ్మి మధు, మామిండ్ల సోమల్లు తదితరులు పాల్గొన్నారు.

కళ్లెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కరెంట్ సౌకర్యం కల్పించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ డీఈకి వినతి



నవతెలంగాణ-జనగామ

లింగాలగణపురం మండలంలోని కళ్లెం గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కరెంట్ సౌకర్యం కల్పించాలి కానీ సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు.విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం కాలనీవాసులు జిల్లా కేంద్రంలోని ట్రాన్స్కో డి ఈ కార్యాలయంలో డిఈకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు కళ్లెం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గత మూడేళ్లుగా నివాసం ఉంటున్నారని వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించి కోరారు.విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో పేదలు నివాసం ఉంటున్నారన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్ కరెంట్ బిల్లు బకాయి రూ.46,078 రూపాయలు కట్టకుండా వదిలేశారన్నారు. ఈ బిల్లు చెల్లించితే మీకు విద్యుత్ సరఫరా చేస్తామని సంబంధిత విద్యుత్ అధికారులు చెబుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు చెప్పిన వెంటనే ఇళ్ళలో నివాసం ఉంటున్న నిరుపేదలు కరెంటు బిల్లు బకాయిలు చెల్లించినప్పటికీని విద్యుత్ పునరుద్ధరణ చేయకపోవడం సరైనది కాదన్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఇళ్లలో నివాసం ఉంటున్నవారు నాన అవస్థలు పడుతున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లలోకి విష పురుగులు పాములు తిరుగుతున్నా యని అన్నారు.

విద్యార్థులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా నిలిపివేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్, లింగాల గణపురం పార్టీ మండల బాధ్యులు తూటి దేవదానం, నాయకులు, కాలనీవాసులు గోసంగి శంకరయ్య, మబ్బు పరశురాములు, తిప్పారపు ఉమేష్, హతీయ సుల్తానా పాల్గొన్నారు.

సామర్థ్యానికి మించి వాహనాల్లో లోడింగ్

- ధ్వంసం అవుతున్న రోడ్లు, పైపు లైన్లు
- అవస్థల్లో గ్రామస్తులు - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

గ్రామంలో ఏవీధిలో చూసినా రోడ్ల పరిస్థితి దయనీ యంగాఉంది. మండలంలోని ఇప్పగూడెంలో మొరంమట్టి తరలిస్తున్న వాహనాలు అధిక లోడ్‌తో రవాణా జరుగుతున్న క్రమంలో అంతర్గత రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. అంతేగాకుండా ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లపై వర్షపు నీరు నిలిచి పూర్తిగా బురదమయంగా మారడంతో గ్రామ వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు సామర్థ్యానికి మించి భారీ వాహనాల్లో మట్టి తరలింపుతో ఇంటి నల్లాల కలెక్షన్ల పరంగా ఉన్న పైపులు తరచూ దెబ్బతింటున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా భారీ వాహనాల్లో మట్టి తరలిస్తున్న లారీలకు అడ్డుకట్ట వేయాలని, వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా డ్రెయినేజీ వ్యవస్థ పునరుద్ధరించాలని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్వచ్ఛదనం పచ్చదనంపై జెడ్పీ సీఈవో సమీక్ష



నవతెలంగాణ-బచ్చన్నపేట

స్వచ్ఛతనం పచ్చదనంపై ప్రత్యేక సమీక్షలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామాల కార్యదర్శులు, పలు శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ముఖ్యఅతిథిగా జెడ్పీ సీఈవో సరిత హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయం చేసుకుంటూ గ్రామాలలో ఈనెల 5నుండి 9 వరకు మురికి కాలువలను, పరిసరాలను శుభ్రం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసే విధంగా ప్రతి ఒక్కరు ఆయా శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విశాలాక్షి, ప్రత్యేక అధికారి వినోద్‌కుమార్, అగ్రికల్చర్ ఏవో విద్యాధరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అనిల్ రాజు, చక్రధర్, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల విద్యా సంస్థలలో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

గిరిజన సంక్షేమ గురుకుల బాలికల విద్యా సంస్థల్లో స్పాట్ అడ్మిషన్ల కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోరె జ్యోస్న తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ,కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు 2024-25 సంవత్సరానికి గాను 5వ తరగతి ,ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో గల ఖాళీల సీట్లు భర్తీకి ఈ నెల 5వ తేదిన స్పాట్ అడ్మిషన్లను వరంగల్ , కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు ఆదేశానుసారం, ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. గిరిజన విద్యార్థినుల 5వ తరగతిలో 3 సీట్లు, ఎంపీసీ మొదటి సంవత్సరంలో 4 సీట్లు కలవు.ఈ నెల 5న ఉదయం 10 గంటల కు అన్ని ఒరిజినల్, జీరాక్స్ దవీకరణ పత్రాలతో హనుమ కొండ జిల్లా, హసన్ పర్తి మండలం దేవన్నపేట్ గ్రామంలోని పాఠశాలలో హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

వ్యవసాయ పంప్ సెట్టు చోరీ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జూలై 27న గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ పంప్ సెట్టు దొంగిలించినట్టు బక్క నాగరాజు తెలిపారు. దేవాదుల కాలువలో ఆరుతడి పంటల కొరకని నీటిలో ఉండే మోటరు తెచ్చుకున్నట్లు నాగరాజు తెలిపారు. ఇటీవల కాలంలో దేవాదుల నీరు రాకపోవడంతో అదే కాలువలో మోటారు ఉండడంతో మోటారుకు గల ప్లాస్టిక్ పైపు కట్ చేసి మోటారు ఎత్తుకెళ్లినట్లు రైతు తెలిపారు. చుట్టుప్రక్కల ఎక్కడైనా ఆచూకీ దొరుకుతుందని వెతికిన ఎక్కడ మోటారు అడ్రస్ దొరకకపోవడంతో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినామని నాగరాజు అన్నారు.

విధుల్లో చేరిన సూపరింటెండెంట్ రవీందర్



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్.రవీందర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ గట్టుమల్లు, సిబ్బంది యాదయ్య, యాకన్న శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలు నాటి సీపీఐ(ఎం) నిరసన



నవతెలంగాణ-మహబూబాబాద్

రహదారులపై భారీ గుంతలు పడి వర్షాల వల్ల నీటి మడుగులుగా మారి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మొక్కలు నాటి నిరసన తెలిపిన సంఘటన శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 30వ వార్డు హెూలియా దాసరి వాడలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి గాడిపెల్లి శ్యామ్ మాట్లాడుతూ... రోడ్లపై ఆగిన వర్షపు నీటితో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

అంతర్గత రోడ్లను మెరుగుపర్చాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మునిగలవీడు గ్రామంలోని అంతర్గత రోడ్లను బురదమయం లేకుండా మెరుగుపరచాలని కోరుతూ శుక్రవారం మహిళలతో కలిసి సీపీఐ(ఎం) నాయకుడు ఈసంపల్లి సైదులు బురద గుంతలో పిచ్చి మొక్కలు నాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ ఎదుట గుంతలో నీరు ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది చిన్నారులు అనారోగ్యం బారిన పడే వీలుందన్నారు. అలాగే ఎస్సీ కాలనీతో పాటు పలు అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయని అన్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరారు. సంగీత భద్రమ్మ,ఎల్లమ్మ సుగుణ, వెంకటమ్మ, చైతన్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వంట గదులు నిర్మించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదులు నిర్మించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు కోరారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ చెట్ల కిందనే వంటలు వండుతున్నారని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే కోడి గుడ్లు, వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు రూ.10వేల వేతనం ఇవ్వాలని, నెల నెల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పెండింగ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లలిత, శ్రీలత, కుంట విజయ, జ్యోతి , శోభ, కుంట లలిత, దండు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

'అంజద్ అలి'కి ఘన సన్మానం



నవతెలంగాణ-నెలకుదురు

మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఇటీవల బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి ఎండి అంజద్ అలీని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ జ్యోతి, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్, ఆదూరి కలదర్ రాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ సుభాషిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండీ అంజద్ అలీ గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. అలాగే గ్రామానికి వచ్చిన నూతన పంచాయతీ కార్యదర్శి సుంకర్ మధుకు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, రేస్ వెంకన్న, సోమయ్య, పుల్లారెడ్డి, రాజారాం,కారోబార్ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమావేశం ఏర్పాటు చేయాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ లో కొందరి నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం లోపించిందని వెంటనే స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకుల మధ్య సమిష్టి విధానానికి సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెస్‌డెంట్ టి కృష్ణగౌడ్ కోరారు. స్దానిక వర్తక సంఘం భవనం లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడారు. మండల కాంగ్రెస్ నాయకుల మధ్య కొంత అనైక్యత ధోరణి ఏర్పడిందని వెంటనే సమావేశం ఏర్పాటు చేసి నాయకులు, కార్యకర్తల మధ్య భేదాభిప్రాయాలు లేకుండా సమన్వయ పరచడానికి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రానున్న స్దానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ వెంకటరెడ్డి, ఆర్ వెంకట్రామయ్య, జర్పుల భీముడునాయక్, గుండా వెంకటరెడ్డి, కె రామకృష్ణ, ఆళ్ల సాంబశివరావు, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, షంషాద్ బేగం, పృథ్వి, రాంజీ తదితరులు ఉన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలి



నవతెలంగాణ-గూడూరు

ఎస్టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు భానోత్ రామన్న నాయక్ కోరారు. శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్‌కి మండలంలోని మచ్చెర్ల గ్రామంలో తన స్వగృహంలో వినతిపత్రం అందజేశారు. గతంలో ఎస్టి కార్పొరేషన్ స్కీం కింద లోన్లకు దరఖాస్తు చేసుకున్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. గిరిజనులకు రావాల్సిన రుణాలు మంజూరై ఉన్నాయని, వెంటనే రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ భాస్కర్ నాయక్, బోడ బాలునాయక్, మురళినాయక్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-తొర్రూరు

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ శుక్రవారం పట్టణంలోని వార్డులలో పర్యటించి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. 15వ వార్డులో పర్యటంచి నిల్వ నీటిని తొలగించారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల వృద్ధిని నియంత్రించాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు,వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఆయుష్ హోమియో' సేవలకు దిక్కెవరు ?

- **పోస్టులన్నీ ఖాళీ... !**

నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం ప్రభుత్వం హెూమియో వైద్య శాలలు. వాటి నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో ఏజెన్సీ ప్రజలకు ఎక్కడ కూడా హెూమియో వైద్యం అందని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు మారినా ఎలాంటి మార్పు లేకపోవడం గమనార్హం. దీంతో ప్రభుత్వ హోమియో వైద్య శాలలు మూసివేసే దిశలో ఉన్నాయా అనే సందేహం తలెత్తుతోంది. ఇందుకు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ప్రభుత్వ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న ఆయుష్ హెూమియో డిస్పెన్సరీనే నిదర్శనం.

మండల వ్యాప్తంగా సుమారు 60వేల జనాభా ఉంది. నిత్యం సుమారు 10మంది దాకా ఈ హోమియో డిస్పెన్షరీకి



వస్తుంటారు. కాగా డిస్పెన్సరీలో ఫార్మసిస్ట్, మెడికల్ ఆఫీసర్, ఎస్ఎన్ఓ ముగ్గురు ఉండాలి. కానీ, పోస్టులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గతంలో మార్చి వరకు ఏఎస్ఓగా విధులు నిర్వహించిన సంజీవరావు బదిలీపై జమాండ్లపల్లి డిస్పెన్సరీకి వెళ్లి ఈ జూలై 31 తో సంజీవరావు పదవి విరమణ పొందారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వైద్యాధికారిగా రజిత హనుమకొండ లోని వడ్డేపల్లికి బదిలీపై వెళ్లారు. దీంతో గూడూరు ఆయుష్ హెూమియో డిస్పెన్సరీ. పరిస్థితి గందరగోళంగా మారింది. ఉన్నతాధికారులు వర్క్ ఆర్డర్‌పై కొత్తగూడలో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న



పద్మను వారం రోజుల్లో మూడు రోజులు విధులు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లి గ్రామంలో ఉన్న డిస్పెన్సరీలో పరిస్థితి కూడా భిన్నంగా మారింది. అక్కడ ఎవరూ లేకపోవడంతో నిత్యం మూతపడి దర్శనమిస్తోంది. లక్షలు వెచ్చించి నిర్మించిన హోమియో వైద్యశాల కేంద్రాలు నిత్యం తాళం వేసి దర్శనమిస్తున్నాయి. తక్షణమే గూడూరు ఏజెన్సీ మండల ప్రజలకు ఉపయోగపడేలా ఆయుష్ హెూమియో డిస్పెన్సరీలో సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల వరంగల్ ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన ప్రమీలదేవి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఏజెన్సీ ప్రజలకు ఆయుష్ సేవలందించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదమని తెలిసినా.. తప్పని ప్రయాణం

నవతెలంగాణ-గార్ల

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని రాంపురం సమీపంలో ఉన్న పాకాల చెక్ డ్యాం పై నుండి భారీగా వరదనీరు ప్రవహిస్తుండడంతో ఈ ప్రాంత ప్రజల రహదారి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు మద్దివంచ, రాంపురం గ్రామ పంచాయతీల పరిధి గ్రామాల తోపాటు సుమారుగా పది గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోతాయి. విద్యార్థులు పాఠశాల కు, వివిధ పనులు చేసే కూలీలు, రైతులు,సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగులు ఆస్పత్రికి రావాలన్న



అనేక పనుల నిమిత్తం మండల కేంద్రానికి రావాలంటే రైల్వే బ్రిడ్జి మీదుగా రైల్వే పట్టాల వెంబడి కాలినడకన ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బతుకు జీవుడా అంటూ రాకపోకలు సాగిస్తున్నారు. నిత్యం రైళ్ల రాకపోకలతో ఈ ప్రాంత ప్రజలకు ప్రమాదం పొంచి



ఉందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు ఈ ప్రాంత ప్రజలు రహదారి కష్టాలు తీర్చడానికి పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో**

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రంగా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుండి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా జెడ్ చోంగ్తు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మునిసిపల్, వైద్య శాఖ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. అంగన్‌వాడీ,ఆశ,స్వయం సహాయక సంఘాలతో, యాక్టివ్ యూత్ సంఘాలతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పట్టణాల్లో మునిసిపల్ సిబ్బంది తో సమన్వయం చేసుకొని వార్డులలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పాఠశాలలో, కాలేజి, హాస్టళ్లలో సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై డిబేట్, కాంపిటీషన్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రోగ్రాం అధికారులు ప్రత్యేక క్యాంపుల ద్వారా యాంటీ లార్వా కార్యక్రమాలను చేయించాలని, రోజు వారీగా యాక్షన్ ప్లాన్ నివేదికలు అందజేయాలని అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ పరీక్షల ర్యాపిడ్ కిట్‌లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మునిసిపల్ కమిషనర్ రవీందర్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, మలేరియా ప్రోగ్రాం అధికారి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

- **డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళి**



నవతెలంగాణ-నెల్లికుదురు

సీజనల్ వ్యాధులను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక వైద్యాధికారి నందన దేవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు,అంటు రోగాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. ఇండ్లలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎవరి ఇంటి ముందు వారు పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శాంతమ్మ, పీహెచ్ఎన్ రజిని, హెచ్ఇఓ యాకయ్య, ఎస్‌యుఒ శ్రీరాములు, హెల్త్ సూపర్‌వైజర్ లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో భారీ వర్షాల కారణంగా పాడైపోయిన రోడ్ల మరమత్తుల కోసం నిధులు మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేప్పట్టే కార్యక్రమాలపై శుక్రవారం మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా రోడ్ల మరమ్మత్తు కోసం ఒక్కో వార్డుకు రూ.50 వేలు కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో డీఈ ఉపేందర్, ఏఈలు సురేష్, కుమార్ పాల్గొన్నారు.

మహిళలు పొదుపును అలవర్చుకోవాలి

- **డీపీఎంలు గద్దం శ్రీనివాస్, చంద్రశేఖర్**

నవతెలంగాణ-పెద్దవంగర

మహిళలు పొదుపును అలవర్చుకుని ఆర్థికంగా స్థిరపడాలని డీపీఎంలు గద్దం శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీనిధి ఆర్ఎం మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శ్రీ తులసి మండల సమాఖ్య 8 వ వార్షికోత్సవాన్ని అధ్యక్షురాలు దంతాలపల్లి రేణుక అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ.. ఎన్పీఏ బకాయిలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, మహిళలకు రక్తహీనత లేకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఎస్‌హెచ్‌జి, వివో మీటింగులు ఏర్పాటు చేసి, మండలంలోని అన్ని వీవోలు ఏ గ్రేడ్ లో ఉండే విధంగా సిబ్బంది పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, సీసీలు జి. సుధాకర్, ఎస్. సుజాత, ఎం. పద్మమ్మ, బి. సుధాకర్, ఎమ్మెస్ కార్యదర్శి భద్రమ్మ, ఎమ్మెస్ కోశాధికారి స్వాతి, ఎంఎస్ ఏ ఆశాలత, ఆపరేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి అధికారులతో విద్యారంగం అస్తవ్యస్తం

- **ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు**

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్రంలో విద్యా రంగాన్ని పర్యవేక్షించాల్సిన డీఈవోలు, డిప్యూటీ డిఈఓ లు, ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యా రంగం పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో శాసనమండలి సమావేశంలో విద్యారంగంపై రవీందర్రావు మాట్లాడారు. జిల్లా స్థాయిలో విద్యా రంగాన్ని పర్యవేక్షించవలసిన డిఈవోలు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో కేవలం ఐదుగురు మాత్రమే ఉండగా మిగిలిన అందరూ ఇన్చార్జిలుగా కొనసాగుతున్నారని అన్నారు మహబూబాబా ద్ జిల్లాకు పూర్తిస్థాయి డీఈవో లేదని, విద్యాశాఖ ఏడి, డీఈవో కొన సాగుతున్నారని, ఆయనకు బీఈడీ పట్టా కూడా లేదని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు విద్యారంగ సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. ఒక మాఫి యా డాన్ లాగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణలో 56 డిప్యూ టీ పోస్టులు ఉండగా నలుగురు మాత్రమే పూర్తిస్థాయిలో ఉన్నారని అన్నారు. మిగిలిన అందరూ ఇన్చార్జిగా కొనసాగుతున్నారని అన్నారు. మండల స్థాయిలో 484 మంది ఎంఈవోలు ఉండాలని, కేవలం 15 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎంఈవోలుగా ఉండడంతో పాఠశాలలు పట్టించుకోవడంలేదని అన్నారు ప్రభుత్వం స్పందించి విద్యారంగాన్ని పటిష్టం చేయాలని కోరారు.

సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని మడిపల్లి శివారులోని సోమవరపు కుంట తండాలో శుక్రవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు విద్యాసాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు రైతు రుణ మాఫీ పొందిన రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మెరుగు మల్లేశం గౌడ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ రెండు లక్షల రైతు రుణమాఫీని మాఫీ చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిపోతుందని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్, బానోతు వీరన్న,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు సరిత, మంగమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ ఐసీడీఎస్ సీడీపీఓగా ఎం ఎల్లమ్మ

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఐసిడిఎస్ సిడిపిఓగా ఎం ఎల్లమ్మ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రాజెక్టు కార్యాలయంలో నూతనంగా బాధ్యతలను స్వీకరిస్తున్న ఆమెకు అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మరిపెడలో పనిచేసిన సిడిపిఓ శిరీష మహబూబాబాద్ బదిలీ కాగా, డోర్నకల్ సిడిపిఓగా పనిచేస్తున్న ఎల్లమ్మ మరిపెడ ప్రాజెక్ట్ అధికారిగా వచ్చారు. ఈ కార్యక్రమంలో యు డి సి భాను ప్రసాద్ , మరిపెడ, నరసింహుల పేట, దంతాలపల్లి, చిన్న గూడూర్ మండలాలకు చెందిన సూపర్వైజర్లు వీ రాజ్యలక్ష్మి, ఎం శ్రీలత, జి రాణి, బి పద్మ, ఎం ఉష, బి శ్రీదేవి, ఆర్ సుధా, కే కవిత, తోపాటు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, మండల నాయకురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, తదితరులు ఉన్నారు.

దివ్యాంగురాలి భూమి కబ్జా...

పోలిస్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు వివాహిత మహిళ బత్తెం ఎల్లమ్మ కు చెందిన వ్యవసాయ భూమిని తన సోదరుడు దౌర్జన్యంగా కబ్జా చేసుకున్నా సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తనకు న్యాయం చేయాలని బాధితురాలు గతనెల 30న మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఎల్లమ్మ శుక్రవారం విలేకరులకు తన దగ్గర ఉన్న భూమి పత్రాలను చూపించి న్యాయం చేయాలని వేడుకుంది. తన తండ్రి ఇచ్చిన 20 గుంటల భూమితో పాటు తన సొంతంగా మరో 28 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం ఎకరం ఎనిమిది గంటల భూమినీ తెలంగాణ ప్రభుత్వం ఎల్లమ్మ పేర పట్టా పాస్ పుస్తకం ద్వారా సర్వహక్కులు కల్పించబడిందన్నారు. తన సోదరుడు బత్తేం వెంకన్న నన్ను బెదిరించి భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసుకున్నారని , ఇదేమిటని ప్రశ్నించినందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలు తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టును ఆశ్రయించగా వెంకన్నకు కోర్టు నోటీసులు పంపించినట్లు తెలిపింది. ఇది కోర్టు పరిధిలో ఉండగా వెంకన్న మళ్లీ భూమిని సాగు చేసుకుంటున్నారని, సదరు వ్యక్తి రాజకీయ నాయకుల అండదండలతో నాపై దౌర్జన్యానికి దిగుతున్నాడని ఆరోపించింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఎస్టిడిఎస్ కార్యాలయం నుండి గూడూరు ప్రధాన కూడలి వద్దకు ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాధాన్యత నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు జ్యోతి, కళావతి, రాజేశ్వరి, అనిత, విజయ కుమారి, శ్యామల, మంజుల, వివిధ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నెల్లికుదురు : నెల్లికుదురు నరసింహులగూడెం గ్రామాలతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్ మద్ది విజయ, ఐ పద్మ జ్యోతి, ఎం పద్మ, బిందు, కే పద్మ, కుమ్మరికుంట్ల మాధవి, ఊర్మిళ తెలిపారు. శుక్రవారం తల్లిపాల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయాలు భద్రమ్మ, మంజుల నీల సుల్తానా, ఆశ వర్కర్లు ఉమా, అరుణ, నిర్మల, రజిత తదితరులు పాల్గొన్నారు.



విషపూరితమైన పురుగు మందులు ఆరోగ్యానికి హానికరం

నవతెలంగాణ-పర్వతగిరి



అత్యంత విషపూరితమైన పురుగు మందులు ఆరోగ్యానికి హానికరమని ప్రజ్వల్ కార్యకర్త స్కైలాబ్ బాబు వర్ధన్నపేట మండలం లోని రాంధన్ తండా లో డబ్ల్యూడబ్ల్యూఎఫ్- హెచ్ అండ్ ఎం ప్రాజెక్టులో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి హెచ్‌హెచ్‌పిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అత్యంత విషపూరితమైన పురుగు మందులు (హెచ్ హెచ్ పి) మనుషుల ఆరోగ్యానికి, పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో కాన్సర్, జన్యులపైన, హార్మోన్స్ పైన ప్రభావం చూపిస్తాయన్నారు. భావి తరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని చెప్పారు. రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పారు. పర్యావరణం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు, జలచరాలు, జంతువులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. అందువల్ల రైతులు సాంప్రదాయ యాంత్రిక, భౌతిక జీవ నియంత్రణ పద్ధతులు పాటించడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని, నేల ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చుని, తద్వారా భవిష్యత్ తరాలకు మంచి భూమిని అందించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ కార్యకర్త స్కైలాబ్ బాబుతో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ రైతులు, మహిళలు రైతులు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఖానాపురం

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగులు జాగ్రత్తలు పాటించి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అశోక్ నగర్ సబ్ సెంటర్, మంగళారపేట గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. గ్రామాల ప్రజలను పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలం కావడంతో దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. సాధారణ జ్వరాలకు సైతం వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని సూచించారు. శుద్ధమైన నీరును సేవించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమాలలో డాక్టర్ రాకేష్, రుచిత, వినోద, రమ్య, ఆశలు కవిత, శారద, అనిత, పంచాయతీ పంచాయతీ కార్యదర్శి దివ్యతోపాటు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీసీ కాలనీ రోడ్డు సమస్యను తీర్చాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని సూర్య థియేటర్ వెనుకాల ఉన్న బీసీ కాలనీ, టీచర్స్ కాలనీ రోడ్డు సమస్యను పరిష్కరించి కాలనీకి పక్కా రోడ్డును నిర్మాణం చేపట్టాలని కోరుతూ శుక్రవారం బీసీ కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందంకు వినతిపత్రమిచ్చారు. ఈకార్యక్రమంలో సంతోష్, పొట్లపెల్లి వీరస్వామి, కక్కెర్ల యాకయ్య ప్రభాకర్, సమ్మయ్య, క్రిష్ణ, అఖిల్, రమేష్, యుగేందర్, రాంచంద్రయ్య, సురేష్, సూరయ్య రాజేందర్, మురళీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఈవర్షాకాలం సీజన్‌లో ప్రభలే వ్యాధులతో జాగ్రత్తలు పాటిస్తూనే అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని నెక్కొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమన్ అన్నారు. నెక్కొండ మండలం దీక్షకుంట, సీతారాంపురం గ్రామాల్లో వైద్య శిబిరాల్లో రోగులకు పరీక్షించడంతోపాటు పొలాల వద్దకు వెళ్లి ప్రజలతో మాట్లాడి గ్రామాల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వైద్య పరీక్షల అనంతరం మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, సూపర్‌వైజర్ రవిచందర్, ఎఎన్ఎం సరితా, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎస్సీ వర్గీకరణ కోసం 30సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి సాధించిన మందకష్ణ మాదిగ చిత్రపటానికి శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద పాలు పార్టీల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి ఓబీసీ సెల్ వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ఎల్లంశెట్టి వీరస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాలలో సరైన న్యాయం దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ జరిగేందుకు తగిన కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పిట్ట సరస్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఓర్సు దేవేందర్, డివిజన్ కార్యదర్శి, సూర కుమార్, బిఆర్ఎస్ నాయకులు బొల్లె సాంబయ్య, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును తక్షణమే అమలు చేయాలి

నవతెలంగాణ- పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలనిఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లోని వడ్లకొండ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి మండలం మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు వల్లందాసు చిన్న రంగయ్య, వల్లందాసు ఎల్లయ్య నరుకుడు సమ్మయ్య, ఇల్లందుల భాస్కర్, వల్లందాస్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణ ముప్పై సంవత్సరాల సుదీర్ఘ పోరాటం లో ఎన్నో కష్ట, నష్టాలు భరించి సాధించడం జరిగిందని శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి,వర్ధన్నపేట నియోజక వర్గ ఇంఛార్జి ఈరెల్లి శ్రీవాస్, ఎలికట్టే ప్రభాకర్, పడిశాల సతీష్, ఏలికట్టే దయాకర్, గ్యార అనిల్, పడిశాల రాములు, ఎల్లయ్య, ఇలబెల్లి సురేష్, పూల్యాల అశోక్, సంపూర్ణ, భాగ్యమ్మ అనిత, గాదరి కళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

5.50 కేజీల ఎండుగంజాయి పట్టివేత

మొబైల్ స్వాధీనం.. నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ- నెక్కొండ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నెక్కొండ మీదుగా అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు నెక్కొండ సిఐ ఎన్.చంద్రమోహన్ తెలిపారు. నెక్కొండలో శుక్రవారం రాత్రి సిఐ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెక్కొండ రైల్వే స్టేషన్ సమీపంలో ఇంచార్జ్ ఎస్సై అరుణ్ కుమార్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా వ్యక్తి కనిపించడంతో తనిఖీ చేయగా ఎండు గంజాయి తరలిస్తున్నట్లు ఎస్సై గుర్తించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా తుని నుంచి సమీర్ సుమన్ వద్ద నుంచి కొనుగోలు చేసిన 5.507 కేజీల ఎండు గంజాయిని నిందితుడు మహారాష్ట్రలోని తానే జిల్లా కుల్యాన్ బదిలాపూర్ చెందిన పుష్కర హరిదాస్కంథం నెక్కొండ రైల్వే స్టేషన్ మీదుగా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. వెంటనే గంజాయి తో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించామన్నారు. స్వాధీన పరుచుకున్న ఎండు గంజాయి 5.507 కేజీల విలువ 1.37 లక్షలు ఉంటుందన్నారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ సోమ్లా నాయక్, కానిస్టేబుల్ కాజా మోహినుద్దీన్, రమేష్ ఉన్నారు.

స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించాలి

ట్రైకర్ జీఎంకు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్ వినతి

నవతెలంగాణ-తాడ్వాయి



స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని, హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ భవన్‌లో రాష్ట్ర ట్రై కార్ జనరల్ మేనేజర్ కుంజ శేఖర్ రావుకు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్వయం ఉపాధి రుణాలకు సంబంధించిన యూనిట్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తమ పరిధిలో ఉన్న ట్రైకర్ లేదా, గిరివికాస్, లేదా మైక్రో ఇండస్ట్రీ లేదా, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ వీటిలో ఇదో ఒకటి పథకం మంజూరు చేసి ఉపాధి కల్పించాలని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి స్వయం ఉపాధి రుణాలు ఇవ్వకుండా ఉండటం వలన యువత మొత్తం నిర్వీర్యమైందని గతంలో కాకుండా ఇప్పుడు ఏజెన్సీలోని యువత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి



తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి

పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు దిగి చిరంజీవి మాట్లాడుతూ గత సంవత్సరం 2022 నవంబర్ నెలలో రాష్ట్ర సీసీఎఫ్ డోబ్రియల్‌ని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ కలిసినప్పుడు 2023 ఫిబ్రవరి లోగా 2016 నుండి 2023 వరకు తునికాకు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి వెంటనే రూ.200 కోట్లు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయం లో విడుదల చేశారు. కాని ఇప్పటి వరకు బోనస్ డబ్బులు ఏలబ్ధిదారుని కి కూడా పూర్తిగా రాలేదని, చాలా మందికి అసలు డబ్బులే రాలేదన్నారు. డబ్బులు జమ అయిన వారికే మరల జమ అవుతున్నాయని, అసలు కష్టపడి ఆకు సేకరించిన తునికాకు సేకరణ దారులకు నష్టం జరుగుతుందని మండిపడ్డారు. గత జూన్ నెలలో ధర్నా చేసినపుడు 10 రోజులలో అందరికి డబ్బులు జమ చేస్తామని ఈరోజు వరకు ఎవ్వరికి డబ్బులు జమ చెయ్యలేదని ధ్వజమెత్తారు. అంటే లబ్దిదారుల పట్ల అటవీశాఖ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. త్వరలో కూలీలకు ఎవరికీ చెందాల్సిన డబ్బులు వారికీ జమచేయక పోతే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తునికాకు కూలీల సమస్యను పరిష్కారం చేయాలని అటవీశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆగబోయిన సంతోష్, తిరుపతి, బండ సమ్మయ్య, మంకిడి కృష్ణ, కల్లూరి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మరువడంతో ధీనస్థితిలో వృద్ధురాలు

చంద్రుగొండలో మంచానపడ్డ తల్లిని వదిలేసిన వైనం

నవతెలంగాణ-నెక్కొండ



కడుపున పుట్టిన పిల్లలు వృద్దాప్యంలో ఇంత కూడుపెట్టి కంటిలో పెట్టుకుని చూసుకుంటారని ఆశించిన ఆతల్లికి దీనస్థితి, దిక్కులేని తల్లిగా మనోవేదనే మిగిలింది. కొడుకులు చూసుకోవడం మానినా కోడల్లైనా చూసుకుంటారని ఆశించిన ఆఅత్తకు కూటికి దిక్కులేని స్థితిలో శిథిలావస్థలో ఉన్న ఇంటిలో వదిలేసిన హృదయవిదారక ఘటన నెక్కొండ మండలం చంద్రుగొండలో ఆలస్యంగా వెలుగుచూసింది. మండలంలోని చంద్రుగొండకు చెందిన వడ్డె కొమురమ్మ ఆరోగ్యంగా బాగులేక మంచానపడడంతో ఇద్దరు కుమారులు, కోడళ వదిలేయ్యడంతో మంచానికే పరిమితమైన ఆతల్లి వీపు, కాళ్ల భాగంగా పుండ్లు ఏర్పడి చీమలు పారుతున్న ఘటనను చూసి చలించిన గ్రామస్తులు స్పందించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమురమ్మకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు పరమేష్-విజయలు వరంగల్‌లో నివాసముంటారు. చిన్నకుమారుడు కుమారస్వామి-పద్మలు చంద్రుగొండలో నివాసముంటారు. చిన్న కొడలు పద్మ అంగన్‌వాడీ టీచర్. వృద్దురాలు కొమురమ్మను శిథిలావస్థలో ఉన్న పాత ఇంటిలో ఉంచారు. కొద్దిరోజుల క్రితం కొమురమ్మ జారిపడగా వరంగల్‌లోని ఓ ఆసుపత్రిలో చూపించగా కాలు విరగడంతోపాటు మెదడులో రక్తం గడ్డకట్టడంతో ఇంటికి చేర్చారు. పాత ఇంటిలో ఉంటున్న వృద్దురాలి వద్ద ఏవ్వరూ వెళ్లకపోవడంతో మంచానికే పరిమితమైన కొమురమ్మ రోజుల తరబడి మంచంలో ఉండడంతో పుండ్లయి దీంతో చీమలు, దోమలు పారుతూ దీనస్థితికి చేరింది. ఇరుగుపొరుగువారు స్పందించి కుటుంబ సభ్యుల ప్రశ్నిస్తే అంగన్‌వాడీ టీచర్ పద్మ బూతుల పురాణం ఎత్తుకుంటుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈవిషయమై గ్రామ కార్యదర్శి సమన్‌రెడ్డి, వైద్యుడు రాహుల్ చికిత్స చేశారు. ఎస్సై మహేందర్ వృద్దురాలి ఘటనపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ టీచర్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడితే పిల్లలకు బడిలో పాఠాలెలా చదివిపిస్తారన్నారు. అధికారుల విచారణ అనంతరం వృద్దురాలి పరిస్థితి ఎంటో అని గ్రామస్థులు వేచి చూస్తున్నారు.

వీధులన్ని బురదమయం.. పడకేసిన పారిశుధ్యం..



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన వర్షాలకుపస్రా గ్రామంలోని వీధులన్ని బురదమయం అయ్యాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బృందం గ్రామంలోని వీధులను పరిశీలించింది. ఈ సందర్భంగా కార్యదర్శి ఆగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని 8వ వార్డులో గల రోడ్డు చినుకు పడితే చిత్తడే. హై స్కూల్ పక్క బజారు బురదమయంగా మారడం వలన స్కూలుకు వెళ్లే విద్యార్థులు, హాస్పిటల్ కి వచ్చే ప్రజలు ఈ రోడ్డు వెంబడి నడవాలంటే భయపడుతున్నారు. కనుక గ్రామపంచాయతీ అధికారులు ,మండల అధికారులు స్పందించి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసి సీసీ రోడ్డు, డ్రైనేజీలు కట్టించి ప్రజల అవసరాలు తీర్చాలని సీపీఐ(ఎం) పార్టీ బృందం డిమాండ్ చేస్తుందన్నారు. వీధులలో వర్షపు నీరు ఇంకా నిలువ ఉండడం వల్ల పారిశుధ్యం లోపించి దుర్గంధం వేస్తోందని, దోమలు చేరి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే రహదారులను బాగు చేయడంతో పాటు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఒకవేళ చేయని ఎడల ప్రజలను ఏకం చేసి గ్రామపంచాయతీ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిపిఎస్ స్కూల్ సందర్శించి మధ్యాహ్నం భోజనం,పాఠశాల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి. గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, పార్టీ నాయకులు సోమ మల్లారెడ్డి, పల్లపురాజు కందుల రాజేశ్వరి, మంచాల కవిత బుర్ర శ్రీనివాస్, ఉపేంద్ర చారి, అశోక్ కిట్టు, అచ్చమ్మ కైక మురళి, అరుణ్ జీవన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతి హైస్కూల్ లో గ్రీన్ కలర్ డే సెలబ్రేషన్స్


నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో శుక్రవారం గ్రీన్ కలర్ డే వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వడుప్సా జిల్లా అధ్యక్షుడు బొల్లం కనకయ్య, కార్యదర్శి జన్ను విలియమ్స్ కోశాధికారి బలవారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండే రంగుల పట్ల మక్కువ ఏర్పరచాలని ప్రకృతి సౌందర్యాన్ని కలిగిన ఆకుపచ్చ రంగు పట్ల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండే విధంగా గ్రీన్ కలర్ డే సెలబ్రేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పలురకాల పూల, పండ్ల మొక్కలను సైతం పాఠశాల ఆవరణలో నాటారు. కాగా కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు ధరించి, ఆకుపచ్చ బొమ్మలు, పలు రకాల వస్తువులు తీసుకువచ్చి ఆకుపచ్చ బెలూన్లతో అలంకరించి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ తన సొంత ఖర్చులతో అంగన్ వాడి కేంద్రాలలో ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు అంగన్ వాడి కేంద్రాలకు మూడు ఫ్యాన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, నాయకులు గోనె రవీందర్, నామసాని రమేష్, జన్ను విజేందర్, జన్ను హరి, అంగన్ వాడి సిబ్బంది జన్ను వసంత, వంగేటి సాంబలక్ష్మి, జన్ను భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

అమృతం కన్నా.. అమ్మపాలు మిన్న..

నవతెలంగాణ - పర్వతగిరి



అమృతం కన్న అమ్మపాలు గొప్పవని అప్పుడే పుట్టిన పాప కు ఆరు నెలల వరకు విధిగా తల్లి పాలు పట్టించాలని గోలిగాని తండా అంగన్‌వాడీ టీచర్ బోడ సుమిత్రా తెలిపారు, మండలం లోని గోలిగాని తండాలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆమె బాలింతలకు తల్లిపాల విశిష్టత, అప్పుడే పుట్టిన పిల్లలకు పాలు పట్టించే విధానం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఆరు నెలల వరకు తప్పకుండా తల్లి పాలనే పట్టించాలని, ఆరునెలల నుండి రెండు సంవత్సరాల వరకు అదనపు ఆహారం అందించడం మీద బాలింతలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బాలింతలు, అంగన్‌వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

మండల స్థాయిలో.. వాలీబాల్ పోటీలు

నవ తెలంగాణ-గోవిందరావుపేట



మండల స్థాయిలో పస్రా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పస్రా ఎస్సై ఎ.కమలాకర్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలోని ఆసక్తి కలిగిన యువత అందరూ ఈ పోటీలలో పాల్గొనాలని, గెలిచిన యువతకు బహుమతితో పాటు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు తమ టీమ్ సభ్యులతో కలిసి పస్రాపోలీస్ స్టేషన్ నందు ఆగస్టు 3 వ తేదీ నుండి 6 వ తేదీ మధ్యలో నమోదు చేసుకోగలరని .మరిన్ని వివరాల కొరకు నంబర్లు మెబైల్. 8712530189, 8712530410 నెంబర్లలో సంప్రదించాలన్నారు. .

జాతీయ రహదారిపై కూలిన చెట్టును క్లియర్ చేసిన పోలీసులు

గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పస్రా చెక్ పోస్టు వద్ద జాతీయ రహదారి పై చెట్లు విరిగి పడటం తో ఆ మార్గం లో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆ మార్గం లో ప్రయాణించే వాహనదారులు డయల్ 100 ద్వారా పస్రా ఎ.కమలాకర్ కి విషయం చెప్పగా ఆ రాత్రి వెంటనే స్పందించిన ఎస్సై స్వయంగా చెట్లు విరిగి పడిన ప్రాంతానికి వెళ్లి చెట్లను వెంటనే జెసిబి సహాయంతో తొలిగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అర్ధరాత్రి డయల్ 100 కు స్పందించి సమస్యను పరిష్కరించిన ఎస్సై పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీఆర్ ఎస్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షురాలు బత్తుల రాణి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశమై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మాజీ కోరిక గోవింద నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్. మాజీ ఎంపిటిసి వెలిశాల స్వరూప. సీనియర్ నాయకులు అజ్మీర సురేష్. చుక్క గట్టయ్య. రఘువీర్. బొల్లం ప్రసాద్. కృష్ణారెడ్డి. సింగం చందర్ కరుణాకర్. భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

నవతెలంగాణ -తాడ్వాయి

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైందని ములుగు జిల్లా ఎంఎస్పీ అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకు సుప్రీంకోర్టు తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గజ్జల నరేందర్, జిల్లా సీనియర్ నాయకులు పురుషోత్తం నారాయణ, మండల నాయకులు రాంబాబు, సమ్మయ్య, మహిళా నాయకులు మాజీ సర్పంచ్ లు పుల్లూరు గౌరమ్మ, లంజపెళ్లి నరసయ్య, సంపత్, జీడి బాబు, స్వామి, సందీప్, నర్సయ్య, పురుషోత్తం నర్సింగరావు, నరేష్, పుట్టయ్య, అంబాల సాగర్, రవి, ఈసం ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టు కూలి ఇండ్లు ధ్వంసం..

కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.. సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఈదురు గాలులు వర్షాలకు చెట్టు కూలి రెండు ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆ గ్రామానికి చెందిన బండారి నరసింహులు, బండారి రమేష్ ల ఇంటిముందు గత కొన్ని ఏళ్ల నాటి వేపచెట్టు ఉంది. గురువారం రాత్రి బలమైన ఈదురు గాలులు, వర్షాలకు వేపచెట్టు ఒక్కసారిగా కూలి ఇండ్లపై పడింది. ఆ సమయంలో ఇంట్లో మనుషులు ఉన్నప్పటికీ శబ్దానికి హుటాహుటిన అందరూ బయటికి పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులతోపాటు రెండు ఇల్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కాగా ఆఇళ్లల్లోని కుటుంబ సభ్యులు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని వారికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ డిమాండ్ చేశారు చెట్టు కూలి విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఒక రోజంతా గడుస్తున్న రెవెన్యూ అధికారులకు మాత్రం కనువిప్పు కలగలేదన్నారు. తహసిల్దార్, సిబ్బంది గాని వచ్చి కనీసం కుటుంబాన్ని పరామర్శించిన సందర్భాలు లేవన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వస్తేనే అధికారులు వారి వెనక వస్తారా లేకుంటే ప్రజలపై పట్టింపు లేదా అని దావూద్ ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ పాలకులు స్పందించి ఆకుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వసంత నాగయ్య యాకూబ్, పెద్ది నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాలలో పారిశుధ్యం చేపట్టాలి

నవతెలంగాణ-వాజేడు:



గోదావరి వరదల అనంతరం ముంపు గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు. వర్షకాలంలో గ్రామాలలో మురుగునీటి కాలువలు లేక నీళ్లు నిలువ వుండి, దోమలు చేరి ప్రజలను కుట్టటం వలన అనేక విష వ్యాధులు ప్రబలు తున్నాయని, గ్రామ పంచాయితీలకు బ్లీచింగ్ కొనటానికి కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని, చెత్త చెదారం పేరుకు పోయి దోమలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అనేక గ్రామపంచాయితీలకు నిధులు లేక విద్యుత్ దీపాలు కూడా లేక చీకటిలో ప్రజలు తిరుగుతున్నారని, ఇకనైనా ప్రభుత్వం, పంచాయితీలకు నిధులు మంజూరు చేసి పారిశుద్యం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు దామోదర్, గుగిల్లా దేవయ్య, బచ్చల క్రిష్ణబాబు, కారం భూలక్ష్మి పాయం కుమారి, బచ్చల సౌమ్య, పాయం ప్రసాద్, కుర్సం నాగలక్ష్మి చంద్రశేఖర్, నరేష్, సంతకుమారి, వాసం పెంటయ్య తదితరలు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు సరికాదని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మోహన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మోహన్ రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసి ఒక్కొక్క సర్పంచ్ లక్షల్లో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నామన్నారు. మాయొక్క వేదనను గాంధేయ మార్గంలో ప్రభుత్వానికి తెలియపరుస్తామని ఈరోజు హైదరాబాద్ సెక్రటరేట్‌ను ముట్టడించి మా బాధలను ప్రభుత్వానికి విన్నవించుకునే కార్యక్రమంలో భాగంగా వెళ్లేది ఉండే ఇట్టి కార్యక్రమానికి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సర్పంచులు చేసిన పనులకు న్యాయంగా రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి ఆదుకోవాలన్నారు. అక్రమంగా సర్పంచ్‌లను నిర్బంధించడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు, నాయకులు. కార్యకర్తలు ఖండించి మాకు అండగా నిలవాలని కోరారు.

గీత కార్మికుల జీవితాలకు భద్రత కల్పించాలి

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం

ములుగు జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-తాడ్వాయి



కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని ఆసంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం సర్వాయి పాపన్న 374 వ జయంతిని పురస్కరించుకొని కలుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అమరుల యాది లో సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పులి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి మృతి చెందిన వారిని స్మరించుకుంటూ ఈరోజు నుండి ఆగస్టు 18 వరకు పాపన్న గౌడ్ జయంతి జిల్లా వ్యాప్తంగా కలుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జీప్ జాత ద్వారా ప్రచారం చేస్తున్నామని నర్సయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శ్రీధర్, కేజీకేఎస్ ఉపాధ్యక్షులు సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పులి పెద్ద నరసయ్య గౌడ్, సీనియర్ నాయకులు బెల్లంకొండ రోషయ్య గౌడ్, నరేష్ గౌడ్, సదయ్య గౌడ్, గడ్డం మొగిలి గౌడ్, బొనగాన శ్రీను, వడ్లకొండ రాజు, బొలగాని శ్రీనుల తో పాటు 50 మంది గీతా కార్మికులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి: సీఐ

నవతెలంగాణ- వెంకటాపురం



విద్యార్థులకు ఇంటర్ విద్య ప్రామాణికమని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుకు బాట లు వేసుకోవాలని వెంకటాపురం సీఐ బండారి కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే పదార్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. యువత మాదకద్రవ్యాల బారినపడి తమ జీవితాలను విచ్ఛిన్నం చేసుకోవద్దని తెలిపారు. తమ తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేసుకునేందుకు జూనియర్ విద్య ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు, జూనియర్ కళాశాల ఇంచార్జ్ అమ్మిన శ్రీనివాసరాజు, కళాశాల బోధకులు,, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుంపెల్లి గూడెంలో తల్లిపాల వారోత్సవాలు

నవ తెలంగాణ-గోవిందరావుపేట

దుంపెల్లిగూడెం అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం తల్లి పాల వారోత్సహవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ దీప మాట్లాడుతూ 1 వ తారీకు నుండి 7 ఆగష్టు వరకు జరుగుతాయని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలని చెప్పారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు అందించడం పరిపూరకమైన ఆహారాన్ని సకాలంలో ప్రారంభించడంపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు కిషోరబాలికలు,,0-2 సంవత్సరాల పిల్లల తల్లితండ్రులు, వారి కుటుంబసభ్యులు తల్లులు ఏఎన్ఎంలు, సిబ్బంది, సరిత, ఆశ కార్యకర్త రాజేశ్వరి, సెక్రటరీ సాంబమూర్తిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
7
శనివారం | ఆగస్టు 3, 2024 | www.navatelangana.com

చైర్మన్ జంగా రాఘవరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర ఆయిల్స్, సీడ్స్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి దంపతులను వివాహ వార్షికోత్సవాని 47 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయకుమార్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జంగా అభిమా నులు వారి నివాసంలో కలిసి ఇలాంటి పెళ్లి రోజులు మరె న్నో జరుపుకోవాలని జంగా సుజాతరాఘవరెడ్డి దంపతులకు శాలువా కప్పి పూలగుచ్చం అందించి కేక్ కటింగ్ చేపించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెలవిజయ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల రాజిరెడ్డి, సత్యవరం మధుకర్ ,వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ , కొండ్ర శంకర్ , విక్రాంత్ ,వంశీ. సురేందర్ , మాచర్ల శేఖర్ , అఖిల్. రంజిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నెరవేరబోతున్న దళితుల చిరకాల స్వప్నం

నవతెలంగాణ-నయీంనగర్



సుప్రీంకోర్టు తీర్పుతో కోట్లాది మంది దళితుల చిరకాల స్వప్నం నెరవేరబోతోందని హర్షం వ్యక్తం చేస్తూ హనుకొండలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరమండ్ల రామకష్ణ పాలభిషేకం చేసి స్వీట్లు పంచుతూ సంబరాలు చేశారు. రామకష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మద్దుతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాల పోరాటాలు ఫలించిందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.

రాయపర్తిలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-నడికూడ

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో అంగన్వాడి సెంటర్, పిహెచ్ సి స్థాయిలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. గర్భిణీలకు బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు అలాగే కిషోర బాలికలకు అంగన్వాడి పౌష్టిక ఆహార విలువల గురించి, అలాగే తల్లి ముర్రుపాల ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. తల్లిపాలు అమతంతో సమానం ముర్రు పాలు పిల్లలలో రోగ నిరోధక శక్తిని పెంపొందించి పిల్లలు అనారోగ్య బారిన పడకుండా కాపాడుతుందని అలాగే పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సునీత, లక్ష్మి, సంతోష, మాలత, అలాగే ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హాజరుకానున్న ఎమ్మెల్యే అశ్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

నేడు శనివారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగే కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరవుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ శుక్రవారం. తెలిపారు. కల్యాణ లక్ష్మి అన్, సీఎంఆర్ చెక్కుల పంపిణీ త పాటు సిడిఎఫ్ నిధులతో మంజూరైన అభివద్ధి పనులకు శంకుస్థాపనలు. చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ....

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేసే డ్యూయల్ డెస్క్ బెంచీల పంపిణీ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశసని రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరవుతున్నారని మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తెలిపారు. డ్యూయల్ డెస్క్ పంపిణీ కార్యక్రమంతో పాటు పదవ తరగతి ఇంటర్మీడియట్లో ప్రతిభ కనబరిచిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలతో నగదు ప్రోత్సాకాలను అందిస్తున్నామని గంట రవీందర్ తెలిపారు.

ఎంపీడీవోను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



నూతనంగా వచ్చిన ఎంపీ ఓ, ఎంపీడీవోను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ను మండల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. సత్కరించిన వారిలో గుర్రపు బాలరాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసపేట రవీందర్ రె డ్డి, గంగం బుచ్చిరెడ్డి,బచ్చన్నపేట పట్టణ మాజీ ఉపసర్పంచ్ కొండ హరికిషన్, జంగిడి సిద్ధులు,గంగరబోయిన మహేందర్, నీల రమేష్, బంగారం క్రాంతి తదితరులు ఉన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకుల పాలాభిషేకం



నవతెలంగాణ-సుబేదారి

యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మాదిగ ఉద్యోగులు మందకష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తూ, కతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కాంట్రాక్టు, పార్ట్ టైం ,నాన్ టీచింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మందకష్ణ మాదిగ ,అంబేద్కర్ లకు పాలాభిషేకం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయడం గూర్చి భారత అత్యున్నత న్యాయస్థానం ,సుప్రీంకోర్టు తీర్పు వెలువడించడంపై మాదిగ ఉద్యోగులందరూ హర్షాతిరేకం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల పోరాటం ఈ ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, ఇట్టి గొప్ప తీర్పు వెలువరించిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు . ఈ కార్యక్రమానికి అతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ విచ్చేసి భారత దేశంలో అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన సమాన న్యాయం జరగాలని భావించి ఈ విధంగా సుప్రీంకోర్టు నుండి తీర్పురావడం పై స్వాగతిస్తూ మాదిగ ఉపకులాల అందరికీ న్యాయం జరగడంపై తన పూర్తి మద్దతు తెలుపుతున్నానని ప్రకటించారు.

కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ బాధ్యులు డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ జూల సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని, ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో సైతం అమలు చేసి మాదిగ ఉపకులాలకు న్యాయం చేస్తామనడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ట్స్ కాలేజ్ నాన్ టీచింగ్ నాయకులు పుల్ల సుశీల్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల కళ నెరవేరుతున్నందుకు దీనిపై అహర్నిశలు శ్రమించిన మందకష్ణ మాదిగ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ డి బిక్షపతి, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ ఐలేశ్వర్, డాక్టర్ ఏ రవీందర్, డాక్టర్ ఎస్ స్వామి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోహన్ ,డాక్టర్ టి సంజీవ్ ,డాక్టర్ ఎన్ చందర్, కళాశాల నాన్ టీచింగ్ నుండి సూపరిండెంట్ పద్మావతి గారు మహర్షి, రాజేష్, శ్వేత, ఉపేందర్, సమ్మయ్య సెక్యూరిటీ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ నడికుడా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంనికి పూలమాలవేసి అనంతరం పాలాభిషేకం చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు నియమించిన ఏడుగు రు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇవ్వడం హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడికుడా మండల జడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, సీనియర్ నాయకులు వీరేశలింగం, బొట్ల ప్రేమ్ సాగర్, మేకల రఘుపతి, సహాయ కార్యదర్శి బొల్లారం అనిల్ కుమార్, దుప్పటి ఐలయ్య, నడికుడా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దుప్పటి శ్రీకాంత్, నేరెళ్ల అరుణ్, దుప్పటి విజేందర్, పోశయ్య, మహిపాల్, రవీందర్, లింగయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

శాయంపేట : ఎస్సీ ఉప వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల ప్రకటన ఇవ్వడానికి పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కొప్పుల, శాయంపేట గ్రామాల్లో బిఆర్ఎస్వి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో, దండోరా ఉద్యమంతో చేపట్టిన ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కల సాకారం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన మొదటి అసెంబ్లీ సమావేశంలో సీఎం కేసీఆర్ తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, మాజీ ఎంపిటిసి గడిపే విజయా విజయ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మామిడి భాస్కర్, కుమ్మరి రాజయ్య, అరికిళ్ళ దేవయ్య, మసికే సదయ్య, విజయ్, ప్రవీణ్, రమేష్, అశోక్, క్రాంతి, కట్టయ్య, సుధాకర్, రాజయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో ఎంఎస్పి మండల ఇన్చార్జ్ పాకల కుమారస్వామి ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ , ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో 30 ఏళ్ల పోరాటాన్ని, ఆరు దశాబ్దాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రిజర్వేషన్ల సమ పంపిణీకి, సామాజిక న్యాయానికి నిదర్శనంగా మారిందని ఈ విజయం మాదిగల విజయంగా, అమరవీరుల విజయంగా, ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజల విజయంగా భావిస్తూ ఉద్యమానికి 30 సంవత్సరాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సామాజిక ఉద్యమ నమస్కారాలు అనంతరం బచ్చన్నపేట మాజీ మండల అధ్యక్షులు గిద్దల రమేష్ పాల్గొని 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొని పనిచేసిన ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకున్ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కిరణ్,ఎంఎస్పి సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ , సీనియర్ నాయకులు నల్ల అంజయ్యమాదిగ వీహెచ్పీఎస్ మండల ఇన్చార్జ్ అల్వాల స్వామి మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, వేచరిని వెంకటేష్, అల్వాల అజయ్, రాగిచెట్టి కిషన్ , కర్రె శ్రీనివాస్, ఎర్రోళ్ల రాజు, గిద్దల కనకయ్య, బొట్టు గణేష్, మేడి రాజు, ఎర్రోళ్ల యాదయ్య, శ్రీపతి యాదగిరి, దేవయ్య, నల్ల శ్రావణ్ కుమార్, చల్ల పురం శ్రీకాంత్, కర్రె నరేష్, రావు రూపాయల బాల్నరసి, ఇరుగు మహేందర్, కర్రే బిక్షపతి, యాదగిరి, చెవిటి ఆనందం, కొమ్ము శ్రీకాంత్, అల్వాల నిఖిల్, అల్వాల ఉదయ్,సూర్య, మాజీ సర్పంచ్ గంధ మల్ల ఇస్తారి , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల్ రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ మండలం చీటూరు గ్రామంలో వీహెచ్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ గడ్డం సోమరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించడం జరిగింది. 30 ఏళ్ల మాదిగల పోరాటం ఫలించిందని 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చడం కోసం మందకష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి యావత్తు పోరాడి సాధించుకున్న విజయంగా భావిస్తూ అమరవీరులను స్మరిస్తూ జాతి అభివద్ధి కోసం పనిచేస్తామని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గణేష్, ఎర్ర ప్రవీణ్ కుమార్, గడ్డం ఉదయ్ కిరణ్, ఎర్ర అజయ్ ఎర్ర భాస్కర్, పసుల యాదగిరి, వాతల రాం, పసుల ప్రశాంత్, ఎర్ర సురేష్, పసుల మణికుమార్, కొయ్యాట అంజయ్య ,చీటూరు గ్రామ మాదిగలు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలం కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ, జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కల కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సర్వేనుద్దేశించి వారు మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి గదులలో వర్షాకాలంలో వర్షపు నీరు కురవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని బిల్డింగ్ వాటర్ ప్రూఫ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని వస్తువులతో ఫర్నిచర్, ప్రొజెక్టర్, సౌండ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కంప్యూటర్ పరికరాలు కొనుగోలు చేయాలన్నారు. స్టోర్ రూమ్ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. పాఠశాల సుందరీకరణతో పాటు పాఠశాలలో నెలకొని ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి నిరుపేద విద్యార్థులు కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.